

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 312 | పేజీలు - 08 | వెల - 05/- | ఆదివారం 08-11-2026



జడ్పీటీసీ, ఎంపీటీసీ ఫలితాలపై మంత్రి

గెలుపొందిన వారు ప్రజాసేవకు పునరంకితం కావాలని పిలుపు

రాగద్వేషాలకు అతీతంగా పాలన అందించాలని సూచన

ఏపీని దేశంలోనే నంబర్ వన్‌గా నిలుపుతామని ధీమా



ఆంధ్రప్రదేశ్‌లో తాజాగా జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఈ ఎన్నికల్లో కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) సాధించిన విజయం, తమ ప్రభుత్వ సుపరిపాలనకు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని ఆయన అభివర్ణించారు. ఈ విజయంపై లోకేశ్ మాట్లాడుతూ.. “నగరాలు, పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా ప్రజలందరూ కూటమికి మద్దతుగా నిలిచారు. ఈ గెలుపు కూటమి పార్టీల మధ్య ఉన్న సమన్వయానికి, నాయకులు, కార్యకర్తల సమష్టి కృషికి నిదర్శనం” అని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమానికే ప్రజలు పట్టం కట్టారని ఆయన

పరిషత్ ఎన్నికల్లో ఆసక్తికర ఘటనలు

: జగన్ మేనత్త ఊరిలో టీడీపీ.. తోడికోడళ్ల పోరులో జనసేన పైచేయి!

- తమ్మినపట్నంలో ఒక్క ఓటు తేడాతో అరుణ విజయం
- చంద్రవరంలో మూడు ఓట్ల ఆధిక్యంతో టీడీపీ గెలుపు
- పాచిపెంటలో తండ్రి, కుమార్తెకు విజయం
- పెదమల్లంలో తోడికోడళ్ల పోరులో జనసేన అభ్యర్థి గెలుపు
- పోస్టల్ బ్యాలెట్లలో భారీగా చెల్లని ఓట్లు



ఏపీ పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పలు ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల స్వల్ప ఓట్ల తేడాతో అభ్యర్థులు గెలుపొందగా.. మరికొన్ని చోట్ల కుటుంబ సభ్యుల మధ్యే రాజకీయ పోరు సాగింది. ఒకచోట తండ్రి, కుమార్తె విజయం సాధించగా.. మరోచోట తోడికోడళ్ల మధ్య జరిగిన పోటీలో కూటమి అభ్యర్థి గెలిచారు. ఎన్టీఆర్ జిల్లా గణపవరంలో 20 ఏళ్ల తర్వాత టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి విజయం సాధించారు. ఈ గ్రామం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సోదరి, జగన్ మేనత్త విమలమ్మ స్వగ్రామం కావడం గమనార్హం. నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం తమ్మినపట్నంలో టీడీపీ అభ్యర్థి అరుణ రీకౌంటింగ్ తర్వాత ఒక్క ఓటు తేడాతో గెలుపొందారు. తొలుత ఆరు ఓట్ల తేడా రావడంతో అధికారులు మళ్లీ లెక్కింపు చేపట్టారు. ఫలితం వెలువడిన తర్వాత వైకాపా అభ్యర్థి కౌంటింగ్ కేంద్రం వద్ద బైఠాయించి న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం చంద్రవరం ఎంపీటీసీ స్థానంలో

న్యూజిలాండ్‌పై భారత్‌కు 4 పరుగుల విజయం

- న్యూజిలాండ్‌పై భారత్‌కు 4 పరుగుల తేడాతో విజయం
- డీఎల్ఎస్ పద్ధతిలో ఫలితం తేల్చిన వర్షం
- కివీస్‌ను 134 పరుగులకే కట్టడి చేసిన భారత బౌలర్లు
- గుర్నూర్ బ్రార్ నాలుగు వికెట్లతో మెరుపు ప్రదర్శన
- ఐదు వన్డేల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో భారత్




వర్షం.. వికెట్ల పతనం.. ఉత్కంఠభరిత పోరు! చివరకు డక్‌వర్త్ లూయిస్ (డీఎల్ఎస్) పద్ధతిలో భారత్ విజయం సాధించింది. మిగతాది 2లో

విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్..

ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం

- నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో ‘సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్’
- 59 దేశాల నుంచి 1250 మందికి పైగా ప్రతినిధుల భాగస్వామ్యం
- ఏపీలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సమీక్ష
- వాణిజ్యం, గ్రీన్ ఎనర్జీ సహా ఆరు కీలక రంగాలపై ప్రధానంగా చర్చలు



విశాఖపట్నం నగరం మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో 31వ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరగనుంది. ‘నావిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్’ అనే థీమ్‌తో నిర్వహించే ఈ సదస్సులో 59 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొననున్నారు. ప్రపంచ దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు, సాంకేతిక నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు సీఐఐ ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సదస్సు ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలను అనుసంధానించడం ద్వారా చర్చలను వాణిజ్య, సాంకేతిక భాగస్వామ్యాల దిశగా నడిపించాలని సూచించారు.

మిగతాది 2లో



విద్యార్థులకు విజయ్ సర్కార్ భారీ కానుక..

- విద్యార్థుల ఉచిత ల్యాప్‌టాప్‌ల కోసం రూ.2,000 కోట్లు మంజూరు
- పథకానికి ‘వెట్రి ల్యాప్‌టాప్ స్కీమ్’గా పేరు
- డిగ్రీ, డిప్లొమా మొదటి, రెండో ఏడాది విద్యార్థులకు అవకాశం
- పలు ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులకూ వర్తింపు
- ల్యాప్‌టాప్‌లలో ఇంటెల్ కోర్ ఐ5 ప్రాసెసర్ ఉండేలా నిర్ణయం

తమిళనాడు విద్యార్థులకు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ శుభవార్త చెప్పారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందించేందుకు రూ.2,000 కోట్లు మంజూరు చేశారు. ‘వెట్రి ల్యాప్‌టాప్ పథకం’ పేరుతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. 2026-27

‘ఈ20 కాస్తా 420గా మారింది’..

ఇంధన సంస్థలు ప్రజలను మోసం చేస్తున్నాయి: రాహుల్ గాంధీ

- పెట్రోల్‌లో పరిమితికి మించి ఇథనాల్ కలుపుతున్నారని ఆయిల్ కంపెనీలపై రాహుల్ ఆరోపణ
- కర్ణాటక ప్రభుత్వ ల్యాబ్ టెస్టుల్లో 31శాతం వరకు ఇథనాల్ ఉన్నట్లు వెల్లడైందని వ్యాఖ్య



దేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్‌లో ప్రభుత్వం నిర్దేశించిన 20 శాతం పరిమితికి మించి ఇథనాల్ కలుపుతూ ప్రజలను మోసం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. కర్ణాటక ప్రభుత్వం నిర్వహించిన లాబొరేటరీ పరీక్షల ఫలితాలను ఉటంకిస్తూ ఆయన శనివారం ఈ వ్యాఖ్యలు చేశారు. “జు20 కాస్తా 420గా మారింది -- ప్రజల కార్ల నుంచి పెట్రోల్ దొంగిలిస్తున్నారు!” అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శించారు. చమురు సంస్థల టెస్టింగ్ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఆయన ప్రశ్నించారు.

రైతులకు

ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

- రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- రాబోయే 8 నెలలు గడ్డు పరిస్థితులు.. అప్రమత్తంగా ఉండాలని సూచన
- డిసెంబర్‌లో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు..
- కాళేశ్వరం, గోదావరి, కృష్ణా జలాలపై సమగ్ర చర్చ



హకీంపేట: ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం, కరవు పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే ఆరుతడి పంటలను సాగు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కోరారు. ప్రభుత్వం రైతుల మేలు కోరుకుంటుందని, ప్రజలకు అండగా ఉంటుందని చెప్పారు.

మిగతాది 2లో

కొడంగల్ టెండర్లలో పాంగులేటి కంపెనీకి లబ్ధి: కేటీఆర్

కొడంగల్ ఎత్తిపోతలలో భారీ అవకతవకలు జరిగాయన్న కేటీఆర్

రూ.1450 కోట్ల నుంచి రూ.6825 కోట్లకు ప్రాజెక్టు వ్యయాన్ని పెంచారని విమర్శ



ఇరాన్‌తో యుద్ధమే లేదు..

- ఇరాన్‌తో జరుగుతున్నది యుద్ధం కాదన్న ట్రంప్
- గత ఐదు నెలలుగా ఎవరూ చనిపోలేదని వెల్లడి
- ఇరాన్ నుంచి ఇజ్రాయెల్‌ను తానే కాపాడానని వ్యాఖ్య
- ఇరాన్ అణు కార్యక్రమం శాంతియుతమేనని టెహ్రాన్ స్పష్టీకరణ



ఇరాన్‌తో యుద్ధమే లేదు..

ఇరాన్‌తో నెలకొన్న ఘర్షణను 'యుద్ధం'గా పరిగణించలేమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ విషయంలో వాషింగ్టన్ గణనీయమైన పురోగతి సాధించిందని, ఘర్షణకు ముందు కంటే ఇప్పుడే తాము ఎక్కువ చమురును పొందుతున్నామని పేర్కొన్నారు. "గత ఐదు నెలలుగా ఈ ఘర్షణలో ఎవరూ గాయపడలేదు, చనిపోలేదు. అలాంటప్పుడు దీన్ని యుద్ధం అని ఎలా అంటారు? ఇది యుద్ధం కాదు" అని ట్రంప్ స్పష్టం చేశారు.

ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యల భవిష్యత్ కార్యాచరణపై అనిశ్చితి కొనసాగుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికీ సైనిక ప్రత్యామ్నాయాలపై చర్చిస్తున్నప్పటికీ, ఇది యుద్ధం కాదని ఆయన నొక్కి చెప్పడం గమనార్హం.

మరోవైపు, ఇరాన్ అణ్వస్త్ర దేశంగా మారకుండా తాను అడ్డుకోకపోయి ఉంటే, ఈ రోజు ఇజ్రాయెల్ సహా మొత్తం పశ్చిమాసియా ఉనికిలో ఉండేది కాదని ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ఈ మేరకు ఒక పోస్ట్ చేశారు. ఇరాన్ అణు ఆశయాలను అడ్డుకోవడంలో తన పాత్ర అందరికీ తెలిసినా, ఎవరూ బహిరంగంగా అంగీకరించరని ఆయన పేర్కొన్నారు.

"నేను ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా ఆపకపోతే ఇజ్రాయెల్, వాస్తవానికి మొత్తం పశ్చిమాసియా ఈరోజు ఉండేది కాదు. ఈ నిజాన్ని ఎవరూ చెప్పరు, కానీ అందరికీ తెలుసు!" అని ట్రంప్ తన పోస్టులో రాసుకొచ్చారు.

ఇరాన్ అణ్వస్త్రాలను అభివృద్ధి చేయకుండా నిరోధించడమే లక్ష్యంగా 2025, 2026 సంవత్సరాల్లో అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలపై భారీ దాడులు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ దాడుల వల్ల ఇరాన్ అణు కార్యక్రమానికి ఎంత నష్టం వాటిల్లిందనే దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు.

అక్టోబర్‌లో వెలువడిన కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ (సీఆర్ఎస్) నివేదిక ప్రకారం.. ఈ దాడులు ఇరాన్ అణ్వస్త్ర సామర్థ్యాన్ని ఎంతవరకు ప్రభావితం చేశాయో చెప్పడం కష్టమని పేర్కొంది. అంతేకాకుండా గతంలో చేసిన అంచనాల ప్రకారం, ఇరాన్ అసలు అణ్వస్త్రాలను నిర్మించడం లేదని కూడా ఆ నివేదిక గుర్తు చేసింది.

మరోవైపు, తమ అణు కార్యక్రమం కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమేనని, అణ్వస్త్రాలను అభివృద్ధి చేసే ఉద్దేశం తమకు లేదని ఇరాన్ మొదటి నుంచి స్పష్టం చేస్తోంది.

'ఈ20 కాస్తా 420గా మారింది'..

ఇంధన సంస్థలు ప్రజలను మోసం చేస్తున్నాయి: రాహుల్ గాంధీ

కర్ణాటక ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి రిజ్వాన్ అర్షద్ విడుదల చేసిన వివరాల ప్రకారం, రాష్ట్రంలోని ఏడు జిల్లాల నుంచి సేకరించిన 14 పెట్రోల్ శాంపిల్స్‌ను ప్రభుత్వ గుర్తింపు పొందిన ల్యాబ్‌లో పరీక్షించగా, 11 శాంపిల్స్‌లో ఇథనాల్ శాతం 20కి మించి ఉన్నట్లు తేలింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) శాంపిల్‌లో 31.2 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) శాంపిల్‌లో 30.5 శాతం ఇథనాల్ ఉన్నట్లు నివేదికలు వెల్లడించాయి.

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), నయారా ఎనర్జీ, షెల్ వంటి సంస్థల నుంచి సేకరించిన ఇతర శాంపిల్స్‌లో ఇథనాల్ శాతం 25.5 నుంచి 26.5 మధ్య ఉన్నట్లు తేలింది. బెంగళూరు, కోలార్, చిక్కబళ్లాపుర, బెంగళూరు గ్రామీణ, రామనగర, మంగళూరు, తుమకూరు జిల్లాల్లో ఈ శాంపిల్స్‌ను సేకరించారు. అధిక మోతాదులో ఇథనాల్ కలపడం వల్ల వాహనదారుల మైలేజీ తగ్గడమే కాకుండా ఇంజిన్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందని మంత్రి రిజ్వాన్ అర్షద్ ఆందోళన వ్యక్తం చేశారు. మొదట ఈ శాంపిల్స్‌ను ఆయిల్ కంపెనీల ల్యాబ్‌లకు పంపగా, వారు ఇథనాల్ శాతం వివరాలు వెల్లడించలేదని, అందుకే స్వతంత్ర ల్యాబ్‌లో పరీక్షలు చేయించాల్సి వచ్చిందని ఆయన వివరించారు.

ఆరోపణలను ఖండించిన చమురు సంస్థలు

అయితే, కర్ణాటక ప్రభుత్వం, రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ సహా అన్ని చమురు మార్కెటింగ్ కంపెనీలు తీవ్రంగా ఖండించాయి. శాంపిల్స్ సేకరణ, పరీక్షా విధానాలు నిర్దేశిత చట్టబద్ధమైన మార్గదర్శకాల ప్రకారం జరగలేదని ఆక్షేపించాయి. తాము దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 893 శాంపిల్స్‌తో జాయింట్ క్వాలిటీ మానిటరింగ్ నిర్వహించామని, అందులో కర్ణాటకకు చెందిన 56 శాంపిల్స్ కూడా ఉన్నాయని తెలిపాయి.

ఈ పరీక్షల్లో ఇథనాల్ శాతం 19 నుంచి 21 శాతం మధ్యలోనే ఉందని, కర్ణాటక శాంపిల్స్‌లో సగటున 19.3 శాతంగానే నమోదైందని స్పష్టం చేశాయి. ఈ తాజా వివాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం, దాని ప్రభావంపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. వాహనాల పనితీరు, వినియోగదారులపై పడుతున్న భారంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్..

ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం

ఈ సదస్సు ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలను అనుసంధానించడం ద్వారా చర్చలను వాణిజ్య, సాంకేతిక భాగస్వామ్యాల దిశగా నడిపించాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం, సులభతరం అనే భరోసాను ప్రపంచ పారిశ్రామికవేత్తలకు కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, సెమికండక్టర్ రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.

ఈ సదస్సులో మొత్తం 1,250 మందికి పైగా దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని అంచనా. వీరిలో 15 మంది విదేశీ మంత్రులు, 40 మందికి పైగా అంతర్జాతీయ వక్తలు, 350 మంది విదేశీ ప్రతినిధులు, 900 మంది భారతీయ ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్, నేపాల్, యూఏఈ, కెనడా, ఈజిప్ట్ వంటి అనేక దేశాల నుంచి ప్రభుత్వ ప్రతినిధులు, మంత్రులు హాజరుకానున్నారు. అలాగే, ప్రపంచ ఆహార కార్యక్రమం, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొంటారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ఆరు కీలక అంశాలపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. వాణిజ్యం-పెట్టుబడులు, వ్యవసాయం-ఆహార భద్రత, నైపుణ్యాలు-అంతర్జాతీయ ఉపాధి, టెక్నాలజీ-భవిష్యత్ పరిశ్రమలు, స్వచ్ఛ ఇంధనం-సుస్థిర వృద్ధి వంటి అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

వ్యాపార సంస్థల మధ్య కొత్త ఒప్పందాలు, భాగస్వామ్యాలను ప్రోత్సహించేందుకు 400కు పైగా బిజినెస్ టు బిజినెస్ (బీటుబీ), ప్రభుత్వాలతో పరిశ్రమల సంప్రదింపుల కోసం బిజినెస్ టు గవర్నమెంట్ (బీటుజీ) సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు వస్తుందని, రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

విద్యార్థులకు విజయ్ సర్కార్ భారీ కానుక..

రూ.2,000 కోట్లు మంజూరు చేశారు. 'వెట్రి ల్యాప్‌టాప్ పథకం' పేరుతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన ఈ పథకానికి ప్రభుత్వం తాజాగా పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరంలో మొదటి, రెండో ఏడాది డిగ్రీ, డిప్లొమా చదువుతున్న విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించనున్నారు. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఆర్ట్స్, సైన్స్, వైద్య, న్యాయ, వ్యవసాయ, పశువైద్య, మత్స్యశాస్త్ర కోర్సుల విద్యార్థులు కూడా ఈ పథకానికి అర్హులు. గత విద్యా సంవత్సరంలో ల్యాప్‌టాప్‌లు అందుకోని ప్రొఫెషనల్ కోర్సుల మూడు, నాలుగో ఏడాది విద్యార్థులకూ అవకాశం కల్పించారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు మంచి సామర్థ్యం ఉన్న ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో ఇంటెల్ కోర్ ఐ5 ప్రాసెసర్ లేదా దానికి సమానమైన సాంకేతికత ఉండనుంది. పథకం అమలును పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ల్యాప్‌టాప్‌ల కొనుగోలు బాధ్యతను ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ తమిళనాడు (జూజూ)కు అప్పగించారు. నాణ్యత, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పరికరాలను కొనుగోలు చేయనున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురావడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఆన్‌లైన్ తరగతులు, సాంకేతిక నైపుణ్యాల అభ్యాసం, ఉద్యోగ అవకాశాలకు సిద్ధమయ్యేందుకు ఈ ల్యాప్‌టాప్‌లు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

న్యూజిలాండ్‌పై భారత్‌కు 4 పరుగుల విజయం

చివరకు డక్‌వర్త్ లూయిస్ (డీఎల్ఎస్) పద్ధతిలో భారత్ విజయం సాధించింది. న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లో శనివారం జరిగిన రెండో వన్డేలో టీమిండియా 4 పరుగుల తేడాతో గెలిచింది. దీంతో ఐదు వన్డేల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తొలుత భారత బౌలర్లు అదరగొట్టి కివీస్‌ను 134 పరుగులకే కట్టడి చేశారు. లక్ష్య ఛేదనలో భారత బ్యాటర్లు తడబడినా.. చివర్లో వర్షం రావడంతో డీఎల్ఎస్ పద్ధతి భారత్‌కు విజయాన్ని అందించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌ను భారత పేసర్లు ఆరంభంలోనే దెబ్బతీశారు. అఖిబ్ నబీ రెండు వికెట్లు తీసి కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. అన్షుల్ కాంబోజ్ కూడా రెండు వికెట్లు పడగొట్టాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా డారిల్ మిచెల్ మాత్రం పట్టుదలగా ఆడాడు. 104 బంతుల్లో 55 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించే ప్రయత్నం చేశాడు. గ్లెన్ ఫిలిప్స్, టామ్ లాథమ్ ఎక్కువసేపు నిలవలేకపోయారు. కెప్టెన్ మిచెల్ సాంట్నర్ 31 పరుగులతో రాణించాడు. చివరకు 41 ఓవర్లలో కివీస్ 134 పరుగులకు ఆలౌటైంది. గుర్నూర్ బ్రార్ నాలుగు వికెట్లతో సత్తాచాటగా.. అఖిబ్ నబీ, అన్షుల్ కాంబోజ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీశారు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గోల్డెన్ డక్‌గా వెనుదిరగగా.. విరాట్ కోహ్లీ 7 పరుగులకే ఔటయ్యాడు. రోహిత్ శర్మ 23, శ్రేయస్ అయ్యర్ 30 పరుగులు చేసి ఆదుకునే ప్రయత్నం చేశారు. అయితే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో భారత్ కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ 26 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 26 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసిన సమయంలో వర్షం మొదలైంది. ఎంతసేపటికీ ఆట తిరిగి ప్రారంభం కాకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. డీఎల్ఎస్ లెక్కల ప్రకారం భారత్ 4 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. చివరి వరకు పోరాడిన కివీస్‌కు నిరాశే ఎదురైంది.

కొడంగల్ టెండర్లలో పొంగులేటి కంపెనీకి లబ్ధి

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలో భారీ అవకతవకలు జరిగాయని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన కంపెనీకి అనుచిత లబ్ధి చేకూర్చారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉండగా, దానిని ఇప్పుడు రూ.6,825 కోట్లకు పెంచారని కేటీఆర్ విమర్శించారు. రైతులకు ఇంకా చుక్క నీరు అందకముందే, అంచనా వ్యయాన్ని దాదాపు ఐదు రెట్లు పెంచి రాష్ట్ర సంపదను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. టెండర్ల ప్రక్రియలో మంత్రి పొంగులేటి కంపెనీ ప్రధాన పోటీదారుగా ఉందని, మిగతా కంపెనీలన్నీ నామమాత్రపు పోటీదారులేనని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై కేటీఆర్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "క్రోనీ క్యాపిటలిజం, పగటి దోపిడీ అనే పదాలు కూడా ఈ దోపిడీ ముందు చాలా చిన్నవి అయిపోతున్నాయి. రాహుల్ గాంధీ గారూ.. ఈ దోపిడీని వర్ణించడానికి దయచేసి ఏదైనా కొత్త పదాన్ని వెతకడంలో నాకు సహాయం చేయండి" అని అన్నారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి, ప్రాజెక్టుల పేరుతో అంచనాలు పెంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకత లేకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు కట్టబెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.

రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

ప్రజలకు అండగా ఉంటుందని చెప్పారు. ఎల్‌నినో కారణంగా ఎదురయ్యే కరవు పరిస్థితులను అందరం సమిష్టిగా ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఎల్‌నినో ప్రభావంతో ఈ సీజన్‌లో వర్షాలు తక్కువగా పడటంతో పాటు ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, రాబోయే ఎనిమిది నెలలు గడ్డు పరిస్థితులు ఉండవచ్చని సీఎం పేర్కొన్నారు. ఈ పరిస్థితులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. **ప్రత్యేక సమావేశాల్లో నీటి పరిస్థితులపై చర్చ** ఎల్‌నినో ప్రభావం, కరవు పరిస్థితులను ఎదుర్కొనే చర్యలతో పాటు కాళేశ్వరం, గోదావరి, కృష్ణా జలాల అంశాలపై డిసెంబర్‌లో రెండు, మూడు రోజుల పాటు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్రంగా చర్చిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు పూర్తి వివరాలను తెలియజేస్తామని చెప్పారు."మీకన్నా నాకు ఆత్మబంధువులెవరూ లేరు. రాబోయే రోజుల్లో ఎండలు విపరీతంగా ఉండనున్నాయి. ప్రాజెక్టుల్లో నీరు లేదు. నీరు తక్కువగా అవసరమయ్యే ఆరుతడి పంటలు వేయండి. ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని సీఎం అన్నారు. ఇప్పటి నుంచి వచ్చే జూలై వరకు వర్షాభావ పరిస్థితులు ఉండవచ్చని, పంటలు వేసే ముందు రైతులు ఒకసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి తర్వాత 'ప్రజాబలం' కార్యక్రమం చేపట్టి ప్రజల వద్దకు వస్తానని, అన్ని ప్రాంతాల్లో పర్యటించి కష్టాల్లో వారికి అండగా ఉంటానని చెప్పారు.

ప్రాజెక్టుల్లో నీరు అడుగంటింది

రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు అడుగంటిపోయాయని ముఖ్యమంత్రి అన్నారు. ఒకప్పుడు ఇదే సమయంలో వందల టీఎంసీల నీరు ఉండే ప్రాజెక్టులు ప్రస్తుతం నెరెలువారే పరిస్థితికి చేరాయని పేర్కొన్నారు. కరవు పరిస్థితులపై కొందరు రకరకాలుగా మాట్లాడుతున్నారని అన్నారు.

గోదావరిలో ప్రవహించే నీటిని ఎత్తిపోస్తున్నారనే విమర్శలపై స్పందిస్తూ.. ప్రవహించే నీటిని ఎత్తిపోసేందుకు బ్యారేజీలు ఎందుకు అవసరమని ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడంతో కన్నెపల్లి పంపులు పనిచేయడం లేదని చెప్పారు. మేడిగడ్డ గేట్లు మూసి 16 టీఎంసీల నీటిని నిల్వ చేసినప్పుడే పంప్‌హౌస్‌లోకి నీరు వస్తుందని వివరించారు. తుపాకులగూడెం వద్ద నీటిని నిలిపి దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఎత్తిపోస్తున్నామని, ఆ కింద ఖమ్మంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని వినియోగిస్తున్నామని తెలిపారు. నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నారన్న విమర్శలను ఆయన తోసిపుచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద ఒక్క ఎకరా ఆయకట్టు కూడా లేదని, ఆ మూడు బ్యారేజీలు ఏకకాలంలో పనిచేసినప్పుడే శ్రీపాద ఎల్లంపల్లికి నీరు చేరుతుందని సీఎం చెప్పారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా రైతులకు నీరు అందిస్తున్నామని తెలిపారు. **పాలమూరు ప్రాజెక్టులపై ఆవేదన** స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పాలమూరు ప్రాంతంలో తాగు, సాగునీటి సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదని, పరిశ్రమలు కూడా రాలేదని సీఎం అన్నారు. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, తమకు న్యాయం జరుగుతుందని ప్రజలు ఆశించారని తెలిపారు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి, మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాలు పూర్తయి పొలాలకు నీరు అందుతుందని ఆశించినా.. వాటిలో ఏదీ ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్-ఎల్‌బీసీ పూర్తయి ఉంటే నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారమయ్యేదని, అచ్చంపేట ఎత్తిపోతల, సీతారామసాగర్ వంటి ప్రాజెక్టులు కూడా పూర్తి కాలేదని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టి చేవెళ్ల, వికారాబాద్, తాండూరు వరకు నీటిని తరలించేందుకు ప్రాజెక్టును ప్రారంభించి రూ.15 వేల కోట్లు ఖర్చు చేశారని గుర్తుచేశారు. **కొడంగల్‌కు భారీగా అభివృద్ధి పనులు** "ప్రజలు ఆశీర్వదించారు. దేవుడు కరుణించారు. అందరి సహకారంతో కొడంగల్‌కు గొప్ప అవకాశం దక్కింది. అందుకే ఈరోజు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలుగుతున్నాం. మక్తల్-నారాయణపేట-కొడంగల్ పనులు వేగంగా సాగుతున్నాయి. రైతులు నూటికి నూరు శాతం ముందుకొచ్చి భూములు ఇచ్చారు. ఎకరాకు రూ.20 లక్షల పరిహారం చెల్లించి భూములను సేకరించాం" అని సీఎం తెలిపారు. ఢిల్లీ-నోయిడా, ముంబై-పూణె తరహాలో హైదరాబాద్ నుంచి లగచర్ల వరకు పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పారు. హైదరాబాద్ విమానాశ్రయం నుంచి కొడంగల్ వరకు 250 అడుగుల రహదారిని నిర్మిస్తున్నామని, ఈ ప్రాంతానికి వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. తద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. **కొడంగల్‌ను అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దుతాం** "ఒకప్పుడు గుర్తింపు కోసం తాపత్రయపడిన రోజుల నుంచి ఇప్పుడు దేశంలో గుర్తించే స్థాయికి వచ్చాం. అయితే గుర్తింపు ఒక్కటే సరిపోదు. ఇక్కడి పొలాలకు నీళ్లు రావాలి. పంటలు పండాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు. గ్రామీణ వ్యవసాయ ప్రాంత ఆర్థిక వ్యవస్థలో భాగంగా వైద్య, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, నర్సింగ్, వెటర్నరీ, న్యాయ విద్యతో పాటు యంగ్ ఇండియా సమగ్ర పాఠశాల, సైనిక్ స్కూల్ వంటి విద్యాసంస్థలను ఏర్పాటు చేసి కొడంగల్ ప్రాంతాన్ని దేశానికే అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తామని, రూ.10 వేల కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని బైర్మల్ స్ట్రీట్ కు చెందిన హుస్సేన్ బి అనే నిరుపేద మహిళకు డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో షేక్



అల్తాఫ్ సహకారంతో నిత్యవసర సరుకులు అందించడం జరిగినది. హుస్సేన్ బి ఆర్థిక పరిస్థితిని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డిపి మస్తాన్ వలి షేక్ అల్తాఫ్ దృష్టికి తీసుకుని పోగా ఆయన స్పందించి ఆమెకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగినది. దివ్యాంగులకు, నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ తమ సంఘం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు దాతలు సహకరించాలని డిపి మస్తాన్ వలి తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ అల్తాఫ్, నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.ం

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్




కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను, ఓట్ల లెక్కింపు ప్రక్రియను స్వయంగా పరిశీలించి, ఎన్నికల నియమావళికి అనుగుణంగా కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా పర్యవేక్షించారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.
ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

సంప్రదాయాల వెలుగుల్లో బాల అకాడమీ దీపావళి సంబరాలు.. అష్టలక్ష్ముల అలంకరణలో చిన్నారుల సందడి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాల అకాడమీలో దీపావళి వేడుకలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ





సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువల పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు అష్టలక్ష్ములుగా, అమ్మవారి వివిధ రూపాలుగా సంప్రదాయ దుస్తులు, అందమైన ఆభరణాలతో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల అష్టలక్ష్మి అలంకరణలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులందరూ భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు. పిల్లలందరూ కలిసి ముత్యాలు వేసి పండుగ వేడుకల్లో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. దీపావళి అంటే కేవలం దీపాల పండుగ మాత్రమే కాకుండా చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీక అని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థి జీవితంలో జ్ఞానజ్యోతిని వెలిగించుకుంటూ మంచి విలువలు, సంస్కారం, సేవాభావంతో ముందుకు సాగాలని సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మాధవి లత , ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చిన్నారుల ఆనందోత్సాహాలు, సంప్రదాయ అలంకరణలు, భక్తి భావంతో బాల అకాడమీ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

ప్రకృతి పరిరక్షణే జీవన విధానం:
ఘనంగా 'బ్రిక్స్ సుస్థిర జీవనశైలి' వారోత్సవాలు

ఉభయ జిల్లాల్లో జోరుగా సాగిన చైతన్య కార్యక్రమాలు

పరిశ్రమల నుంచి పాఠశాలల దాకా వెల్లివిరిసిన పర్యావరణ స్పృహ

ఆకట్టుకున్న కళాజాతర నాటికలు..

విద్యార్థుల పర్యావరణ ప్రతిజ్ఞ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కాలుష్య రహిత





సమాజమే లక్ష్యంగా, ప్రకృతిని కాపాడుకోవడమే కర్తవ్యంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ూ్రాజదీ) ఆధ్వర్యంలో నిర్వహించిన "బ్రిక్స్ సస్టైనబుల్ లైఫ్‌స్టైల్ వీక్" (సుస్థిర జీవనశైలి వారోత్సవాలు) కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్, మెంబర్ సెక్రటరీ, మరియు జిల్లా యంత్రాంగం మార్గదర్శకత్వంలో నవంబర్ 1 నుంచి 7 వరకు ఏపీపీసీబీ కర్నూలు ప్రాంతీయ కార్యాలయం ఈ కార్యక్రమాలను విజయవంతంగా నడిపించింది.
పరిశ్రమల్లో హరిత విధానాలు:
వారోత్సవాల్లో భాగంగా కర్నూలులోని ఏపీఐఐసీ (ూ్రా××జ) పారిశ్రామికవాడలో పారిశ్రామికవేత్తలు, భాగస్వాములతో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. పరిశ్రమల విస్తరణతో పాటే పర్యావరణ నిబంధనలను పాటించాలని, వ్యర్థాల నిర్వహణలో అత్యాధునిక సుస్థిర పద్ధతులను అవలంబించాలని అధికారులు దిశానిర్దేశం చేశారు.
విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలు:
ముగింపు వేడుకలను "వ్యర్థాల తగ్గింపు" (=ఎఒబఒవ ఔూర్వ) అనే నినాదంతో నిర్వహించారు. ఉభయ జిల్లాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విభిన్న పోటీలు చేపట్టి, రోజువారీ జీవితంలో చెత్తను, ప్లాస్టిక్‌ను ఎలా అరికట్టవచ్చో తెలిపే సరికొత్త ప్రయోగాలను వెలికితీశారు. చిన్నారుల సృజనాత్మక ప్రతిభను ప్రశంసిస్తూ విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులందరితో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.
జీవనశైలిలో మార్పు రావాలి:
కార్యక్రమంలో ఏపీపీసీబీ అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ టి. రామకృష్ణ, లయన్స్ క్లబ్ ప్రతినిధి ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ.. "పర్యావరణ పరిరక్షణ అనేది ఒక్క రోజుతో ముగిసేది కాదు; వ్యర్థాలను తగ్గించడం ప్రతి ఒక్కరి జీవనశైలిగా మారాలి. రేపటి పచ్చని భవిష్యత్తు కోసం నేడే బాధ్యతగా అడుగులు వేయాలి" అని పిలుపునిచ్చారు.
కళలతో కదిలించిన చైతన్యం:
కళాజాతర బృందం ప్రదర్శించిన సాంస్కృతిక నాటికలు, ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రజలను, విద్యార్థులను విశేషంగా ఆలోచింపజేశాయి. పర్యావరణహిత జీవన ప్రాధాన్యతను సంప్రదాయ కళారూపాల ద్వారా హృదయాలకు హత్తుకునేలా వివరించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పారిశ్రామిక రంగ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు మరియు పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో
జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక మండలంలో



గల శ్రీ రాజరాజేశ్వరి స్కూల్ నందు జాతీయ క్యాన్సర్ డే అవగాహన జాతీయ క్యాన్సర్ దినోత్సవం గురించి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం రామేశ్వరరావు మాట్లాడుతూ
క్యాన్సర్ అంటే మన శరీరంలోని కణాలు అదుపు లేకుండా పెరిగిపోవడం. మొదట్లో చిన్న గడ్డలా మొదలై, తర్వాత శరీరంలో ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. కానీ క్యాన్సర్ అంటే చావు అని కాదు. ముందు దశలోనే కనిపెడితే 90 శాతం మందిని కాపాడవచ్చని డాక్టర్లు చెబుతున్నారు. అందుకే ఈ రోజు ముఖ్య ఉద్దేశం భయం పోగొట్టి అవగాహన పెంచడమే.
నవంబర్ 7న ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త మేరీ క్యూరీ పుట్టిన రోజు. రేడియేషన్ గురించి ఆమె చేసిన పరిశోధన వల్లనే క్యాన్సర్ కు రేడియేషన్ చికిత్స మొదలైంది. అందుకే ఆమె జ్ఞాపకార్థం 2014 నుండి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం నవంబర్ 7న జాతీయ క్యాన్సర్ అవగాహన దినంగా జరుపుతోంది. ఈ రోజు దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో, పాఠశాలల్లో ఉచిత స్క్రీనింగ్, అవగాహన కార్యక్రమాలు జరుగుతాయి. క్యాన్సర్ కు కొన్ని ముందస్తు లక్షణాలు ఉంటాయి. తగ్గని దగ్గు, తగ్గని పుండు, నొప్పి లేకుండా శరీరంలో వచ్చే గడ్డ, ఉన్నట్టుండి బరువు తగ్గడం, నోటిలో తెల్లటి మచ్చలు, మలంలో రక్తం రావడం లాంటివి కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు. ముఖ్యంగా భారతదేశంలో నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. 40 ఏళ్లు దాటిన వారు ఏడాదికి ఒక్కసారైనా పూర్తి పరీక్ష చేయించుకోవడం చాలా అవసరం అని మాట్లాడడం జరిగినది. తర్వాత పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ.ఎం.బి.ఎన్. రాఘవేంద్రరావు మాట్లాడుతూ క్యాన్సర్ లో 40 శాతం వరకు మన అలవాట్ల వల్లే వస్తుంది. సిగరెట్, గుట్కా, పాన్ మసాలా, మద్యం పూర్తిగా మానేయాలి. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి. నూనె, మసాలా, ప్యాకెట్ ఫుడ్ తగ్గించాలి. రోజూ 30 నిమిషాలు నడక, వ్యాయామం చేయాలి. అమ్మాయిలకు హెచ్ఐవి టీకా, మహిళలకు రొమ్ము స్వీయ పరీక్ష చాలా ముఖ్యంఅని తెలియజేసారు.జాతీయ క్యాన్సర్ డే సందర్భంగా విద్యార్థులు వేసినటువంటి ధర్మోకోల్ పై రకరకాల క్యాన్సర్లు ఎలా వస్తాయో బొమ్మల ద్వారా చాలా బాగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయ బృందము విద్యార్థులు విద్యార్థులను పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో అంతరాయం ఉండరాదు

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు



నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఏవైనా తప్పనిసరి పరిస్థితుల్లో అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. సోమవారం ఆయన రాజ్ విహార్, బుధవారపేట, బిర్లా కాంపౌండ్, క్రిష్ణ నగర్, చెన్నమ్మ సర్కిల్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం సెట్టూరు కార్యాలయం పక్కనున్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరాయంగా కొనసాగాలని, రోడ్లు, ప్రధాన కూడళ్లు, నివాస ప్రాంతాల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో బాధ్యతగా విధులు నిర్వహించాలని, పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య పనుల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు.



ప్రజాతీర్పుతోనైనా జగన్ కళ్లు తెరవాలి

ప్రజలు అభివృద్ధి వైపు ఉన్నారని పరిషత్ ఫలితాలు స్పష్టం చేశాయి- మంత్రి బీసీ



బనగానపల్లె, నవంబర్ 7, పల్లెవెలుగు ప్రజా తీర్పుతోనైనా వైయస్ జగన్మోహన్ రెడ్డి కళ్ళు తెరవాలని ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసిపి మరోసారి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో చావు దెబ్బ తిన్న వైసిపి తన విధానాన్ని మార్చుకోకపోవడంతో ప్రజలు తిరిగి పరిషత్ ఎన్నికల్లో కూడా అభివృద్ధి వైపు నిలిచి కూటమికి తిరుగులేని విజయాన్ని అందించారన్నారు. ఓటమిని అంగీకరించలేక విమర్శలు చేయడం జగన్ రాజకీయ వైఖరికి నిదర్శనమన్నారు.

కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనకు ప్రజలు మద్దతు ఇచ్చారని తెలిపారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులు సాధిస్తున్న విజయాలు ప్రజల ఆకాంక్షలకు అద్దం పడుతున్నాయని మంత్రి తెలిపారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అరాచకాన్ని కాదన్నారు. ప్రజలు ఎటువైపు ఉన్నారో ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. వైసీపీకి బలమైన ప్రాంతాలుగా చెప్పుకునే రాయలసీమలో సైతం కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించారని తెలిపారు.ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన కోరుకుంటున్నారని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి లభిస్తున్న మద్దతుకు ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమన్నారు.వైసీపీ అధినేత జగన్ ఇప్పటికైనా ప్రజాతీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. ప్రజలు ఇచ్చిన తీర్పును విశ్లేషించుకోకుండా, ఓటమిని అంగీకరించలేక జగన్ అవాస్తవాలు మాట్లాడటం మానుకోవాలన్నారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం వైపు ఉన్నారనే వాస్తవాన్ని ఇప్పటికైనా గుర్తించాలన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో పనిచేస్తామని మంత్రి తెలిపారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లోనూ ప్రజలు ఇదే విధంగా తమ మద్దతు తెలియజేస్తారని, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనకు ప్రజల ఆదరణ కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్

విజేతలకు బహుమతుల ప్రదానం.

బహుమతులు అందచేసిన డాక్టర్ రామకృష్ణారెడ్డి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో హనీఫ్ నగర్ లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు నిర్వహించిన నంద్యాల జిల్లా స్థాయి మూడవ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ లో విజేతలకు రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్.జి.రామకృష్ణా రెడ్డి,రోటరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ సుబ్బయ్య,నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రెటరీ రామ సుబ్బారెడ్డి లు బహుమతులు ప్రదానం చేశారు. విజేతల వివరాలు వివిధ కేటగిరీలలో మొదటి స్థానం సాధించిన క్రీడాకారులు: బాలుర విభాగంలో ప్రజ్వల్,ధనిష్ రాయల్, ద్రువీత్,సాయి రోహన్, షాహుల్ అమీన్, సోహాన్ మొదటి స్థానంలో ఉన్నారు. బాలికల విభాగంలో షన్విత,లీలా అక్షర,మోక్షిత,శాలిని, తపస్య. ద్వితీయ స్థానంలో ఉన్నారు

అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు

ఎస్ ఐ ఆర్-2026లో పేర్లు నమోదు కాని ఓటర్లకు మరో అవకాశం.
నవంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణ - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్)-2026లో భాగంగా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక వెసులుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు. గైర్హాజరు , వలస వెళ్లినవారు , మరణించినవారు , డూప్లికేట్ ఓటర్లు తదితర కారణాలతో ఏ ఎస్ డి డి కేటగిరీ కింద గుర్తించబడిన ఓటర్ల జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాల్లో తిరిగి ప్రదర్శించాలని సూచించారు.

ఏ ఎస్ డి డి కేటగిరీకి చెందిన అర్హులైన ఓటర్లు అవసరమైన డిక్లరేషన్‌తో పాటు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించవచ్చని తెలిపారు. బి ఎల్ ఓ లు సంబంధిత ఓటర్లను నేరుగా లేదా వాట్సాప్, ఈ-మెయిల్, ఎస్ఎంఎస్ ద్వారా సంప్రదించి ఫారాలను అందజేయాలని, రాజకీయ పార్టీల బి ఎల్ ఏ లతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన ఓటర్లకు సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటర్లు తమ ఈ పి సి ఐ నంబర్ ఆధారంగా ఈ సి ఐ వెబ్‌సైట్ లేదా ఈ సి ఐ ఈ ఎన్ టి యాప్ ద్వారా కూడా ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని తెలిపారు.

చిరునామా మారకుండా అదే ప్రాంతంలో నివసిస్తున్న ఓటర్లు అనేక్సరీ-8 డిక్లరేషన్‌తో పాటు ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించాలని, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు కొత్త చిరునామా వివరాలతో అనేక్సరీ-సి జతచేసి సంబంధిత ఈ ఆర్ ఓ/ఏ ఈ ఆర్ ఓ కు అందజేయాలని సూచించారు. నిరాశ్రయ ఓటర్లకు బి ఎల్ ఓ సమర్పించే క్షేత్రస్థాయి ధృవీకరణ నివేదికను నివాస ధృవీకరణగా పరిగణించే వెసులుబాటు ఉందని తెలిపారు.

అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన ఓటర్ల పేర్లు తుది జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నిరాశ్రయులు, బలహీన వర్గాలు, సంప్రదించడానికి వీలుకాని ఓటర్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, డూప్లికేట్ నమోదులకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 2026 నవంబర్ 30న ప్రచురించనున్న తుది ఓటర్ల జాబితాలో పేరు నమోదు కాని అర్హులైన వ్యక్తులు నిరంతర నవీకరణ ప్రక్రియ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. తదుపరి అర్హత తేదీల నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువత కూడా ఓటరుగా నమోదు కావాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాలను జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సద్వినియోగం చేసుకుని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విజ్ఞప్తి చేశారు.

బండి ఆత్మకూరులో

ఇరువురు టిడిపి అభ్యర్థుల విజయం





బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 7: బండి ఆత్మకూరు లో ఒకటి ,రెండు ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ఇరువురు అభ్యర్థులు విజయం సాధించారు. నంద్యాలలో శనివారం జరిగిన కౌంటింగ్ లో ఇరువురు అభ్యర్థులు డిక్లరేషన్ ఫారంలను అందుకున్నారు. బండి ఆత్మకూరు వన్ నుండి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసిన బైరెడ్డి లక్ష్మిరెడ్డి సమీప అభ్యర్థి పై 449 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బండి ఆత్మకూరు టు లో తెలుగుదేశం పార్టీ తరఫున ఎంపిటిసి అభ్యర్థిగా పోటీచేసిన బైరెడ్డి లక్ష్మీదేవి 310 ఓట్లతో మెజార్టీ సాధించారు.

గడివేముల మండలంలో ఎంపీటీసీ అభ్యర్థులను

గెలుపులలో ప్రభంజనం సృష్టించిన టిడిపి..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు జిల్లా గడివేముల మండలంలో మొత్తము 12 ఎంపీటీసీ స్థానాలకు రెండు ఎంపీటీ స్థానాలు ఏకగ్రీవం కాగా 8 టిడిపి ఎంపీటీసీ స్థానాలను గెలుపులో ప్రభంజనం సృష్టించినది రెండు వైసిపి కైవసం చేసుకోవడం జరిగింది. మండలంలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు కూటమి నాయకులు కలుపుకొని మండలానికి గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే గారు చేసిన పనుల అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రచార సమయంలో ప్రజలకు వివరిస్తూ ఎంపిటిసి స్థానాలను కేటాయించిన వారి అభ్యర్థులను గెలుపొందడంలో అన్ని విధాలా సాయ శక్తుల అభిమానులకు కూటమి అభ్యర్థులకు గెలిపించిన నందుకు ప్రత్యేకంగా గడివేముల మండలం తరపున ఎమ్మెల్యే గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అభ్యర్థుల గెలుపు వివరాలు బిలకల గూడూర్ షేక్ రుక్సానా 305 ఓట్లు.(టిడిపి.)2, గడివేముల 1 కొమ్ము మరియమ్మ 121,(టిడిపి)3, దుర్వేసి రామకృష్ణారెడ్డి, 637(టిడిపి) 4, గడివేముల 2 డి లక్ష్మీదేవి 150(టిడిపి) కరిమద్దల అతరున్ బి 815(వైఎస్ఆర్సిపి) పెసరవాయి సి.లక్ష్మీదేవి 271(వైఎస్ఆర్సిపి) బూజనూరు బి చిన్నబాబు 35(టిడిపి) ఎల్కే తండా, జనావత్ సునీత బాయ్ 531(టిడిపి), చిందుకూరు ఎం వెంకటసుబ్బయ్య 420(టిడిపి)గని హర్షవర్ధన్ 150 (టిడిపి) విరు గెలుపు కృషి చేసిన కారణమైన టిడిపి తరపున గెలుపొందిన ఎంపిటిసిలకు గ్రామాలలో మండలంలో నాయకులు అభినందనలు తెలియజేశారు. గడివేముల మండల ఎంపీపీ అభ్యర్థిగా చిందుకూరు మాజీ సర్పంచ్ అనసూయమ్మ ఆమెను ఎంపీపీ అభ్యర్థిగా మండలము ఏకాగ్రం కావడంతో ఆమెకు నాయకులు అభిమానులు కూటమి అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.



శ్రీ చౌడేశ్వరి దేవస్థానంలో వేలం పాటలు





బనగానపల్లె, నవంబర్ 7, పల్లెవెలుగు మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఉ కార్యనిర్వహణాధికారి ఎన్. శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యం లో వేలం పాటలు నిర్వహించారు శనివారం చౌడేశ్వరి దేవస్థానంలో మొదటి సారి పూలదండలు, బొమ్మలు, అమ్మవారి ఫొటోలు, స్టిక్కర్స్, ధారాలు,ఉంగరాలు విక్రయించుకొనుటకు మొదటిసారిగా వేలం పాటలు నిర్వహించారు. పూలదండలు అమ్ముకొను హక్కును ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఎం. పుల్లయ్య వేలంలో 6,72,000/- లకు దక్కించుకున్నారు. బొమ్మలు అమ్ముకొను హక్కును చెరువుపల్లె గ్రామానికి చెందిన అనసూయ 7,00,000/- ల రూపాయలకు దక్కించుకున్నారు. అమ్మవారి ఫొటోలు, స్టిక్కర్స్,ధారాలు,ఉంగరాలు, వగైరా అమ్ముకొను హక్కును నందవరం గ్రామానికి చెందిన బి.సుధాకర్ రెడ్డి 5,15,000/- ల రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు. వేలం ద్వారా దేవస్థానమునకు 18,87,000/- రూపాయలు ఆదాయం వచ్చింది. వేలం పాటలో ఆలయ అసిస్టంట్ కమిషనర్ ,కార్యనిర్వహణాధికారి శ్రీనివాస రెడ్డి, ఆలయ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి, బనగానపల్లి గ్రూప్స్ దేవాలయాల కార్యనిర్వహణాధికారి వై. బ్రహ్మానంద రెడ్డి , ఆలయ సిబ్బంది,గ్రామ పెద్దలు , భక్తులు పాల్గొన్నారు.

శ్రీ చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం



బనగానపల్లె, నవంబర్ 7, పల్లెవెలుగు మండలంలోని నందవరంశ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి కడప జిల్లా కు చెందిన ఉమ్మడి శెట్టి రవితేజ, ఆయన సతీమణి ఉప్పు రేణుక, వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 25,116/- రూ" చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల సమక్షంలో ఆలయ అర్చకులకు శనివారం అందచేశారు.

ఆర్యవైశ్యులు సామాజిక సేవ,

విద్య, వైద్యం, ధార్మిక కార్యక్రమాల్లో రాణించాలి- మంత్రి బీసీ

బనగానపల్లె, నవంబర్ 7, పల్లెవెలుగు ఆర్యవైశ్యులు సామాజిక సేవ, విద్య, వైద్యం, ధార్మిక





కార్యక్రమాల్లో రాణించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కోయిలకుంట్ల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన కాలువ నాగేశ్వరరావు ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన కాలువ నాగేశ్వరరావును మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సేవ, సమాజ అభివృద్ధిలో ఎంతో కీలకం అన్నారు.ఆర్యవైశ్యులు వ్యాపార, వాణిజ్య రంగాల్లోనే కాకుండా సామాజిక సేవ, విద్య, వైద్యం, ధార్మిక కార్యక్రమాల్లోనూ విశేషమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.సమాజంలో ఐక్యత, సేవాభావం, దాతృత్వానికి ఆర్యవైశ్యులు ప్రతీకగా నిలుస్తున్నారని, సమాజ అభ్యున్నతికి వారు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంఘ అభివృద్ధికి, ఆర్యవైశ్యుల ఐక్యతకు కృషి చేయాలని ఆకాంక్షించారు. సమాజ సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం మరింత చురుకైన పాత్ర పోషించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు టంగుటూరు శీనయ్య, నాయకులు, మహిళలు పాల్గొన్నారు

యోగాతో ఏకాగ్రత సాధించవచ్చు

బనగానపల్లె , నవంబర్ 7, పల్లెవెలుగు యోగాతో విద్యార్థులు ఏకాగ్రత సాధించవచ్చని





యోగా మాస్టర్ తిరుమలయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని తెలుగు పేట మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ తిరుమలయ్య మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి యోగ సాధన చేయడం వలన చక్కటి ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచుకోవచ్చు అన్నారు.తడాస్నం, వృక్షాసనం, నటరాజసనం, ప్రాణాయామం రోజు 30 నిమిషాల నుంచి 60 నిమిషాలు చేయడం వలన చక్కటి ఫలితం లభిస్తుందన్నారు . విద్యార్థులు క్రమశిక్షణ, విద్యాబుద్ధులు అలవాటు చేసుకోవడానికి ధ్యానం ఎంత ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

యాగంటి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన కాటసాని ఓబుల్ రెడ్డి



బనగానపల్లె, నవంబర్ 7,పల్లెవెలుగు మండలం లోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి, ఈ కార్యక్రమం లో యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,మనోహర్ రెడ్డి,అంబటి రవిరెడ్డి,పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి,వెంకట సుబ్బారెడ్డి,పార్థ సారథి రెడ్డి,జయ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎన్డీఏ కూటమి ఎంపీటీసీ విజేతలకు ఘన సన్మానం.

-ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని సేవ చేయాలి: మీనాక్షి నాయుడు, కొంకా ఉమాపతి నాయుడు.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలం-1, ఆదోని మండలం-2 పరిధిలో జరిగిన



ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఆదోని నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కొంకా మీనాక్షి నాయుడును, టీడీపీ సీనియర్ నాయకులు కొంకా ఉమాపతి నాయుడును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు, ఉమాపతి నాయుడు విజయం సాధించిన ఎన్డీఏ కూటమి ఎంపీటీసీ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు బాధ్యతను మరింత పెంచిందని, పదవులను ప్రజాసేవకు వేదికగా మార్చుకుని ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారానికి ముందుండాలని వారు ఆకాంక్షించారు. కూటమి అభ్యర్థుల విజయంతో కార్యకర్తల్లో, నాయకుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత .

రుద్రవరం. పల్లె వెలుగు : పర్యావరణ పరిరక్షణ రోజు యోగానంద నరసింహస్వామి టెంపుల్



అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడి బాధ్యత కూడా అని డిప్యూటీ రేంజ్ అధికారి అస్వర్ హుస్సేన్ తెలిపారు. ఐఎఫ్ఎస్, ప్రాజెక్టు టైగర్ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రుద్రవరం రేంజ్ అధికారి మురుతుజావలి ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు సిబ్బంది అహోబిలం సెక్షన్ పరిధిలోని యోగానంద నరసింహస్వామి దేవాలయం పరిధిలో బ్రిక్స్ - పర్యావరణం కోసం జీవనశైలి (లైఫ్) అనే అంశంపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 7వ పరిసరాలలో అటవీశాఖ అధికారులు సిబ్బంది పరిసరాలను శుభ్రం చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా పెద్ద మార్పులు తీసుకురావచ్చు అనే విషయాలను భక్తులకు వివరించారు. మన నిత్య జీవన విధానంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలని, వస్తువులను తిరిగి ఉపయోగించాలని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామన్న విషయాలను వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, గుడ్డ సంచులు మరియు జనపనార (జూట్) సంచుల వంటి పునర్వినియోగ ప్రత్యామ్నాయాలను వాడాలని నొక్కి చెప్పారు. అలాగే వృధా నీటిని అరికట్టాలని, పబ్లిక్ కొళాయిల లీకేజీలను నివారించడం మరియు నీటిని వృధా చేయడం వంటివి చేయకూడదని తెలియజేశారు. ఎలక్ట్రానిక్ వెళ్తారా (ఇ- వేస్ట్) తగ్గింపు యొక్క ప్రాముఖ్యత తెలియజేశారు. ప్రతిరోజు మన జీవితంలో చిన్నవి అయినప్పటికీ అర్థవంతమైన మార్పులను అలవర్చుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రకృతిని రక్షించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి మరియు జీవనం నాణ్యతను మెరుగుపరచడానికి తోడ్పడగలరని అటవీ శాఖ అధికారులు కోరారు. అటవీశాఖ అధికారులు సిబ్బంది భక్తులు ప్రజల భాగస్వామ్యంతో పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర జీవనంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు మాబుఖాన్, రామకృష్ణ, శ్రీనివాసులు, జేమ్స్ పాల్, బీట్ అధికారులు నగేష్, నాగహుసేనయ్య, నరసింహారెడ్డి, సురేంద్ర గౌడ్, ప్రొటెక్షన్ వాచర్లు, తదితరులు పాల్గొన్నారు.

చీకటిని చీల్చి వెలుగులు నింపే దీపావళి..

ప్రతి ఇంటా సిరిసంపదలు, సంతోషాలు వెల్లివిరియాలి

-రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

బనగానపల్లె, నవంబర్ 7, పల్లెవెలుగు దీపావళి




పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని మంత్రి పేర్కొన్నారు. దీపావళి కేవలం దీపాల పండుగ మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆశావహ దృక్పథాన్ని, నూతన ఆలోచనలను, సానుకూలతను నింపే పర్వదినమని అభివర్ణించారు. ఈ పర్వదినం రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ఆనందాల వెలుగులు నింపాలని, ప్రజలందరి జీవితాల్లో అభివృద్ధి, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావం, ఐక్యతతో పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తోందని, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించి, ప్రజల జీవితాల్లో వెలుగులు నిండేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా కొత్త ఆశలకు నాంది పలకాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

బిజెపి, జనసేన అభ్యర్థుల ఓటమికి కారణాలు ఎన్నో!

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 7: కడమలకాలవ గ్రామానికి కూటమి తరపున బిజెపి



ఎంపీటీసీ ఎన్నికలలో పోటీ చేసిన బిజెపి జనసేన అభ్యర్థులను ఎన్నికల ఫలితాలు చావు దెబ్బతీశాయి. కూటమి లో భాగంగా బిజెపి, జనసేన అభ్యర్థులకు గ్రామాలలో స్థానాలు కేటాయించాలని ఆ పార్టీకి చెందిన నాయకులు ఒత్తిడి తెచ్చారు. ఈ మేరకు మొదట్లో అభ్యర్థిని ప్రకటించారు. ఈ విషయంలో టిడిపి కార్యకర్తల నుండి వ్యతిరేకత రావడంతో, బిజెపి అభ్యర్థిని అక్కడి నుండి తొలగించి పెద్దదేవలాపురం, గ్రామానికి కేటాయించారు. ఈ విషయంలో కూడా టిడిపి కార్యకర్తలు నుండి వ్యతిరేకత ఎదురయ్యింది. ఆఖరి క్షణంలో టిడిపి పార్టీకి చెందిన కొందరు నాయకులు గ్రామానికి చేరుకొని ఇరు పార్టీల మధ్య సఖ్యత కుదిరించి కూటమి అభ్యర్థినీ బిజెపికి కేటాయించారు. అయితే ఈ విషయం టిడిపి వర్గాలకు మింగుడు పడనీయలేదు. పార్టీ అధిష్టానం చెప్పింది కాబట్టి మౌనంగానే ఈ విషయాన్ని అంగీకరించారు. గతంలో వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామ సర్పంచ్ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి సర్పంచిగా గెలుపొందడం జరిగింది. గ్రామానికి ఎంపిటిసి కి సంబంధించి బిజెపి అభ్యర్థిని కేటాయించడంతో, టిడిపి చెందిన పార్టీ వర్గాలు మౌనం వహించాయి. శనివారం జరిగిన కౌంటింగ్ ఫలితాలలో వైసిపి అభ్యర్థి విజయం సాధించడం జరిగింది. బి.కోడూరు ఎంపీటీసీకి సంబంధించి అభ్యర్థిని కేటాయించడంలో తెలుగుదేశం పార్టీ పప్పులో కాలేసింది. గ్రామంలో టిడిపి పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నప్పటికీ, కూటమి అంటూ ఇక్కడ అభ్యర్థిత్వాన్ని జనసేన పార్టీకి కేటాయించింది. ఈ విషయం టిడిపి వర్గాలకు మింగుడు పడనీయలేదు. పార్టీ ఆదేశించింది అన్న కారణంతో టిడిపి వర్గీయులు జనసేన అభ్యర్థికి పోటీ చేసినప్పటికీ, చివరకు ఆ గ్రామంలో వైసీపీ అభ్యర్థి విశ్వనాథ్ రెడ్డి విజయం సాధించడం జరిగింది.

మొలగవల్లి ఎంపీటీసీ-2 స్థానాన్ని కైవసం చేసుకున్న సీపీఐ అభ్యర్థి చిలుక కృష్ణవేణి

హోళగుంద పల్లె వెలుగు నవంబర్:07 ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ బలపరిచిన అభ్యర్థి చిలుక కృష్ణవేణి (భర్త: మహేష్) ఘన విజయం సాధించారు. మొలగవల్లి ఎంపీటీసీ-2 స్థానానికి జరిగిన ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి మల్పా జ్యోతిపై 127 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల ఫలితాలు వెలువడగానే సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయోత్సవాలు నిర్వహించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేత చిలుక కృష్ణవేణి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు, తన విజయానికి కృషి చేసిన సీపీఐ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీటీసీగా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మొళగవల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు



పాణ్యం మండలంలో కూటమి హవా..

9 ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ ఘన విజయం..

5 స్థానాలకే పరిమితమైన వైఎస్సార్‌సీపీ

పాణ్యం నవంబర్ 7 పల్లె వెలుగు : పాణ్యం మండలంలో టీడీపీ స్పష్టమైన ఆధిక్యతను చాటుకుంది.



మండల ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ హవా కొనసాగింది. మొత్తం 14 ఎంపీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు 9 స్థానాల్లో విజయం సాధించగా, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు 5 స్థానాల్లో గెలుపొందారు. దీంతో

టీడీపీ విజయం సాధించిన అభ్యర్థులు:

1. పాణ్యం-1 -- గుర్రం సావిత్రి
2. పాణ్యం-2 -- పసుపులేటి రమణమూర్తి
3. పాణ్యం-3 -- మేనావత్ నారాయణమ్మ బాయ్
4. పాణ్యం-4 -- మోదరిచే సుజాత భాయ్
5. కవులూరు -- మన్నే మరియమ్మ
6. మద్దూరు -- అల్లూరి నాగ శేషు
7. కొనిదేడు -- పూసం వెంకటమ్మ
8. భూపనపాడు -- పెద్ద ఇనుముల వెంకటసుబ్బయ్య
9. బలపనూరు -- మంగబోయిన మదన శంకర్

వైఎస్సార్‌సీపీ విజయం సాధించిన అభ్యర్థులు:

. తమ్మరాజుపల్లె -- బిచ్చమ్మగారి వెంకటసుబ్బమ్మ
2. నెరవాడ -- పెరుమాళ్ల చిన్న వెంకటయ్య
3. కందికాయపల్లె -- పలగాటి కుమారి
4. ఆలమూరు -- అందిరాజు నాగలక్షమ్మ
5. గోరుకల్లు -- షేక్ మౌలాన్ బీ

విజయం సాధించిన అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గెలుపు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. టీడీపీ తొమ్మిది స్థానాలను కైవసం చేసుకోవడంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. మండలవ్యాప్తంగా విజయం సాధించిన అభ్యర్థులకు పార్టీ శ్రేణులు అభినందనలు తెలియజేశాయి.

ఆదోని మండలం-2 జెడ్పీటీసీ స్థానంలో టీడీపీ ఘనవిజయం.

6 వేల ఓట్ల భారీ మెజారిటీతో శంకరమ్మ విజయకేతనం.

రెండు ఎంపీపీ స్థానాలూ టీడీపీ ఖాతాలోకి.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలం-2 జెడ్పీటీసీ స్థానంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించింది. టీడీపీ అభ్యర్థి కురువ శంకరమ్మ తన సమీప ప్రత్యర్థిపై సుమారు 6 వేల ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి సత్తా చాటారు. శంకరమ్మ గెలుపుతో టీడీపీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి.

శంకరమ్మ టీడీపీ యువ నాయకుడు గోల్డ్ రఘు తల్లి కాగా, కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్పకు వియ్యంకురాలు కావడం విశేషం. కుటుంబ రాజకీయ నేపథ్యంతో పాటు టీడీపీ నాయకత్వం, కార్యకర్తల సమష్టి కృషి ఆమె విజయానికి దోహదపడినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

మీనాక్షి నాయుడు నాయకత్వంలో జోరు



ఆదోని టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కె. మీనాక్షి నాయుడు నాయకత్వంలో పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. ఈ క్రమంలో మండలం-2 జెడ్పీటీసీ స్థానాన్ని భారీ మెజారిటీతో కైవసం చేసుకోవడంతో టీడీపీ శిబిరంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

రెండు ఎంపీపీ స్థానాలూ టీడీపీ ఖాతాలోకి

ఇదిలా ఉండగా, ఆదోని మండలం-1, మండలం-2 పరిధిలోని రెండు ఎంపీపీ స్థానాలను సైతం టీడీపీ కైవసం చేసుకుంది. జెడ్పీటీసీ స్థానంతో పాటు రెండు ఎంపీపీ స్థానాల్లో ఆధిపత్యం సాధించడం ద్వారా ఆదోని గ్రామీణ ప్రాంత రాజకీయాల్లో టీడీపీ తన బలాన్ని చాటుకుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు.

జెడ్పీటీసీ విజయంతో పాటు రెండు ఎంపీపీ స్థానాలపై పట్టు సాధించడం ఆదోని గ్రామీణ రాజకీయాల్లో టీడీపీకి గణనీయమైన బలాన్ని చేకూర్చిందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. వరుస విజయాలతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

పెద్ద కంబలురు గ్రామంలో అంగరంగ వైభవంగా తెదేపా సంబరాలు.

కేక్ కట్ చేసి గెలుపు సంబరాలు జరుపుకుంటున్న యర్రం మౌనిక రెడ్డి.

రుద్రవరం. పల్లె వెలుగు : నేడు వెలువడిన ఎంపిటిసి ఫలితాలలో మండల పరిధిలోని పెద్దకంబలూరు గ్రామానికి చెందిన యర్రం ప్రతాపరెడ్డి గారాల కుమార్తె యర్రం మౌనిక రెడ్డి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి సిపిఐ పార్టీ అభ్యర్థి పై 655 ఓట్లతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో యర్రం ప్రతాపరెడ్డి నివాసం వద్దకు చేరుకొని శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం యర్రం మౌనిక రెడ్డి



మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గ్రామంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన ఇంటి గడప ఎప్పుడు తెరిచి ఉంటుందని మీ సమస్యలను నాకు తెలిపితే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని మాట ఇస్తున్నానని ఆమె చెప్పారు. అనంతరం ప్రజలు ఆమె మాటల పట్ల సంతోషం వ్యక్తం పరిచి ఆనంద పరవశితులయ్యారు.

మహానంది మండలంలో టీడీపీ విజయకేతనం

11 స్థానాలకు 7 టిడిపి..4 వైసిపి కైవసం..



టిడిపి ఎంపిటిసి అభ్యర్థులు



వైసిపి ఎంపిటిసి అభ్యర్థులు

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలో ఒక జడ్పిటిసి,11 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. శనివారం నంద్యాలలోని జూనియర్ ప్రభుత్వ కళాశాలలో భారీ బందోబస్తు మధ్య కౌంటింగ్ నిర్వహించారు. జడ్పిటిసి స్థానానికి వైసిపి అభ్యర్థి మంద తులసమ్మ పై 850 ఓట్లతో టిడిపి అభ్యర్థి కిలారి లక్ష్మీదేవి విజయం సాధించారు.ఇందులో ఏడు ఎంపీటీసీ స్థానాలు టిడిపి కైవసం చేసుకోగా, వైసిపి నాలుగు స్థానాలు కైవసం చేసుకుందని రిటర్నింగ్ అధికారి ఎస్ అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. ఒక గాజులపల్లె- 1, ఎంపీటీసీ స్థానానికి అధికార పార్టీ అభ్యర్థి, ఏజెంట్లు అభ్యంతరం తెలపడంతో రీకౌంటింగ్ నిర్వహించామని 23 ఓట్లతో గెలుపొందారు అన్నారు. మండలంలోని మసీదుపురం, సీతారామపురం, బొల్లవరం, తిమ్మాపురం, గాజులపల్లె- 1, బుక్కాపురం, తిమ్మాపురం -2 మహానంది, ఎంపీటీసీ స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. గాజులపల్లె-2, తమ్మడపల్లె, గోపవరం, అబ్బిపురం స్థానాలను వైసిపి కైవసం చేసుకుంది. టిడిపి నుంచి గెలుపొందిన బొల్లవరం షేక్ నిమ్మ చెట్ల మదార్ వలి, సీతారామపురం పెరుమాళ్ల శివ కేశవరావు,బుక్కాపురం బుడ్డారెడ్డి యశస్విని,గాజులపల్లె-1 బుడ్డా శ్రీనివాస రెడ్డి, మసీదుపురం ఆవుల సుబ్బ లక్ష్మమ్మ, తిమ్మాపురం-2 మహానంది-నందిమల్ల వెంకటసుబ్బమ్మ,తిమ్మాపురం-ఉల్లి మధుమణి లు విజయం సాధించారు. వైసిపి నుంచి గెలుపొందిన



టిడిపి జడ్పిటిసి అభ్యర్థి కిలారి లక్ష్మీదేవి

తమ్మడపల్లె- కొమ్మ మహేశ్వర్ రెడ్డి, గాజులపల్లె -2 కనుమల లక్ష్మీదేవి,గోపవరం పులిచెర్ల వెంకటలక్ష్మి, అబ్బిపురం షేక్ నూర్ బాషా విజయం సాదించారు. గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ఫారంలు అందజేశారు. దీంతో గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు.

కడమలకాల్వ , సంత జూటూరులో వైసీపీ విజయ ఢంఖా !





బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 7: అందరూ ఊహించినట్లుగానే కడమల కాల్వ, సంత జూటూరు గ్రామాలలో వైసిపి అభ్యర్థులు విజయధ్వంకాను మోగించారు. ఎంపీటీసీ ఎన్నికలు నెల రోజుల నుండి ప్రారంభం కాకముందే ఈ రెండు గ్రామాల నుండి వైసీపీ అభ్యర్థులే గెలుస్తారని ప్రజలు అంచనాలు వేశారు. ప్రజల అంచనాలకు అనుగుణంగానే రెండు గ్రామాలలో అభ్యర్థులు విజయ అవకాశాలను చవిచూశారు. కడమల కాల్వ గ్రామంలో వైసీపీ అభ్యర్థి మద్దిగారి రమణమ్మ సమీప అభ్యర్థి మద్దిగారి బాలలక్షమ్మపై 610 ఓట్లతో విజయం సాధించారు. సంత జూటూరుగ్రామంలో వైసిపి అభ్యర్థి పెద్దినేని శ్రీలత సమీప అభ్యర్థి ఎలగాల ధనలక్ష్మిపై 378 ఓట్లతో గెలుపు పొందారు. సంత జుటూరు , కడమల కాలువ గ్రామంలో తెలుగుదేశం అభ్యర్థుల గెలుపుకై తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రచారం చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది.

విజయం మనదే.. మొక్కు తీరింది!

గజ్జహల్లిలో వైఎస్సార్‌సీపీ తరపున బోయ కాళమ్మ విజయం..

దేవమ్మ అవ్వ ఆశీస్సులతో 101 టెంకాయలతో ప్రత్యేక పూజలు

హోళగుంద పల్లె వెలుగు నవంబర్:07 గజ్జహల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ



చేసిన బోయ కాళమ్మ విజయం సాధించడంతో ఆమె కుటుంబ సభ్యులు, అభిమానులు, అనుచరుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా తాము కోరుకున్న మొక్కు నెరవేరడంతో గ్రామంలోని దేవమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవమ్మ అవ్వ ఆశీస్సులతో విజయం సాధించామని విశ్వసిస్తూ 101 టెంకాయలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మొక్కు తీర్చుకున్న సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ దేవమ్మ అవ్వకు కృతజ్ఞతలు తెలిపారు.


టిడిపికే ఎంపీపీ అధ్యక్ష పదవి

8 టిడిపి, ఆరు స్థానాల్లో వైసీపీ విజయం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 7: ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి శనివారం జరిగిన ఫలితాల్లో 8 స్థానాలను టిడిపి, ఆరు స్థానాలలో వైసిపి అభ్యర్థులు విజయం సాధించారు. భోజనం, చిన్నదేవలాపురం ఎర్నపాడు లింగాపురం సింగవరం ఎర్రగుంట్ల బండి ఆత్మకూరు ఒకటి రెండు స్థానాలలో టిడిపి అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీకి సంబంధించి ఏ కోడూరు, బి కోడూరు,పార్నపల్లి, సంత జుటూరు, కడమల కాలువ, పెద్దదేవలాపురం గ్రామాలలోని ఎంపీటీసీ అభ్యర్థులు విజయ అవకాశాలను పుచ్చుకున్నారు. మెజార్టీ స్థానాలను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపొందడంతో, మండల పరిషత్ అధ్యక్ష పదవినీ టిడిపి అభ్యర్థి కైవశం చేసుకోనున్నారు. లింగాపురం గ్రామానికి చెందిన షేక్ షాహిదా మండల పరిషత్ అధ్యక్ష పదవిని అలంకరించబోతున్నారు. ఈ గ్రామంలో టిడిపి అభ్యర్థి గెలుపుకు గాను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలో స్వయంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి, అభ్యర్థి గెలుపుకు బుడ్డా కృషి చేశారు.

సైకిల్ స్పీడ్‌కు బ్రేక్..
ఫ్యాన్ స్పీడ్‌కు జడ్పీటీసీ విజయం.



ఆదోని (పల్లె వెలుగు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సైకిల్ దూసుకుపోతున్న వేళ ఆ సైకిల్‌కు బ్రేకులు వేసి, ఫ్యాన్ స్పీడ్ పెంచి, ఆస్పరి జడ్పీటీసీ స్థానంలో సునామీ సృష్టించిన గుల్యం బసవరాజు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని ఘనవిజయం సాధించిన బసవరాజు విజయానికి అభినందనలు. ప్రజా సమస్యల పరిష్కారంలో, అభివృద్ధిలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాం.

జడ్పిటిసి, 5 ఎంపీటీసీలు టిడిపి కైవసం



దొర్నిపాడు నవంబర్ 7 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలో ఈనెల 5వ తేదీ జరిగిన స్థానిక ఎన్నికల పోరులో జడ్పిటిసి స్థానంతో పాటు 5 ఎంపిటిసి స్థానాలు టిడిపి పార్టీ కైవసం చేసుకుంది మండలంలో 1జడ్పిటిసి ఉండగరెండు 2వైసీపీ పార్టీ గెలుపొందగ తెలుగుదేశంపార్టీ 5 ఎంపిటిసిలు 1జడ్పిటిసి అభ్యర్థి విజయంసాధించారు,మండలంలో 20వేల 459ఓట్లు ఉండగా 14 వేల ఓట్లు కుపైగా పోల్ అయ్యాయి, ఇందులో జడ్పిటిసి టిడిపి అభ్యర్థిగ పోటీ చేసిన కేదాటి పార్వతికి 11815 ఓట్లు రాగా వైసీపీకి 2129 ఓట్లు పడ్డాయి, ప్రధానంగా ఈ రెండు పార్టీల మధ్యనే పోటీ జరిగింది టిడిపి జడ్పిటిసి అభ్యర్థి కే దాటి పార్వతి7597 ఓట్ల మెజార్టీతో గెలుపొంది విజయం సాధించారు విజయం సాధించిన టిడిపి ఎంపీటీసీ అభ్యర్థులు వైసిపి అభ్యర్థులపై మెజార్టీ సాధించి గెలుపొందారు, ఈ సందర్భంగా గెలుపొందిన జడ్పిటిసి కే దాటి పార్వతి మాట్లాడుతూ ఈ నావిజయం వెనుక ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఉన్నారన్నారు,ఎమ్మెల్యేసహకారంతో ప్రజల అభిమానంతో భారీ మెజారిటీతో గెలుపొందడానికి కృషిచేసినప్రతిటిడిపినాయకునికికార్యకర్తలకుపేరుపేరునకృతజ్ఞతలుతెలుపుతున్నాను అన్నారు

ఘనంగా అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని శనివారం స్థానిక జిల్లా ఆసుపత్రిలోని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి అధికారులు, రేడియాలజీ విభాగం అధికారులు పాల్గొన్నారు. ఎక్స్రే ను తొలుత శాస్త్రవేత్త విల్ హెల్మ్ కాన్రాడ్ రాంట్ జెన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. 1895లో అద్భుతమైన ఆవిష్కరణ చేశారని, ఈ పరిశోధనకు గాను ఆయనకు 1901లో భౌదిక శాస్త్రంలో మొట్టమొదటి నోబెల్ బహుమతి లభించినట్లు ప్రశంసించారు.

పాణ్యం జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్న టీడీపీ..

-1,610 ఓట్ల మెజారిటీతో నంద్యాల రవికుమార్ ఘన విజయం..

పాణ్యం నవంబర్ 7 పల్లె వెలుగు : పాణ్యం మండల జడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నంద్యాల రవికుమార్ ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థిపై 1,610 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎన్నికల అధికారి ఆయనకు గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.ఈ విజయంతో పాణ్యం మండల జడ్పీటీసీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. నంద్యాల రవికుమార్ విజయం పట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు.



14 ఎంపీటీసీ స్థానాలలో ఓట్ల లెక్కింపు.

-వైసిపి ఎంపీటీసీలు 6 టిడిపి ఎంపీటీసీలు7 జనసేన ఎంపీటీసీ 1 .

జెడ్పిటిసి టిడిపి విజయం.


రుద్రవరం.పల్లె వెలుగు: రుద్రవరం మండలం పరిధిలోని 14 ఎంపీటీసీ స్థానాలకు 1 జడ్పిటిసి స్థానానికి నిర్వహించిన ఎన్నికలలో 7 ఎంపీటీసీ స్థానాలు 1 జడ్పిటిసి టిడిపి కైవసం చేసుకోగా, 6 ఎంపీటీసీ స్థానాలు వైసిపి, 1 ఎంపీటీసీ స్థానం జనసేన కైవసం చేసుకున్నాయి. ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల కౌంటింగ్ ను ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించారు. కౌంటింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల అధికారులు ఫలితాలు వెల్లడించారు.

పెద్దకంబలూరు గ్రామంలో టిడిపి – సిపిఐ మధ్య ఉత్కంఠ భరితంగా హోరాహోరిగా జరిగిన పోరులో ఓటర్లు టిడిపి వైపే మొగ్గు చూపారు. టిడిపి అభ్యర్థికి 1121 ఓట్లు, సిపిఐ అభ్యర్థికి 466 ఓట్లు పడ్డాయి. హోరాహోరీగా జరిగిన పోరులో సిపిఐ అభ్యర్థి మంగలి పాములేటి పై 655 ఓట్లతో టిడిపి అభ్యర్థి ఎర్రం మౌనిక రెడ్డి విజయం సాధించి గ్రామంలో పట్టు నిలుపుకున్నారు. అలాగే కోటకొండ గ్రామంలో కూటమి పార్టీలైన టిడిపి, బిజెపి మధ్య జరిగిన పోరులో బిజెపి అభ్యర్థి మల్లాపురం శ్రీనివాసులుకు 126 ఓట్లు రాగ టిడిపి అభ్యర్థి తొట్టెంపూరి రవికుమార్ కు 1296 ఓట్లు పడ్డాయి. బిజెపి అభ్యర్థి పై 1170 ఓట్ల మెజార్టీతో టిడిపి అభ్యర్థి విజయం సాధించి గ్రామంలో పట్టు నిలుపుకున్నారు. హోరా హోరీగా జరిగిన పోరులో రెండు గ్రామాలలో టీడీపీ విజయ డంక మోగించి పట్టు నిలుపుకుంది. రుద్రవరం మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలకు గాను విజయం సాధించిన అభ్యర్థులు. ఆలమూరు ఎంపీటీసీ గా వైఎస్ఆర్సిపి నజీర్ భాష విజయం సాధించారు. చిన్నకంబలూరు ఎంపీటీసీ టిడిపి ఎడవలి లక్ష్మీదేవి, చిత్రనిపల్లె దూదేకుల దస్తగిరమ్మ టిడిపి, యర్రగుడిదిన్నె మందపాటి రవికుమార్ వైసీపీ, కోటకొండ తొట్టెంపూరి రవికుమార్ టిడిపి, మందలూరు మాదం పరిమళ టిడిపి, ముత్తలూరు యేరువల లక్ష్మీనారాయణ రెడ్డి జనసేన, నరసాపురం శూలం ప్రసాద్ వైసీపీ, పెద్దకంబలూరు ఎర్రం మౌనిక టిడిపి, పేరూరు శాగం సావిత్రమ్మ వైసీపీ, ఆర్ నాగులవరం గనిమద్దెల లక్ష్మీదేవి టిడిపి, రుద్రవరం 1 గాంతి మంగమ్మ టిడిపి, రుద్రవరం 2 నల్లవాగుపల్లె మహబ్బి వైసిపి, శ్రీరంగాపురం జంగం విజయలక్ష్మి వైసిపి విజయం సాధించారు. జడ్పిటిసి టిడిపి అభ్యర్థి నరసాపురం గ్రామానికి చెందిన గుర్రం పక్కిరయ్య విజయం సాధించారు. ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలలో విజయం సాధించిన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు అధికారిక పత్రాలు అందజేశారు.

బిలకల గూడూరు గ్రామ ప్రజల రుణం తీర్చుకోలేనిది. షేక్ ఆజం.

నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. ఫేక్ రుక్సానా.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో టిడిపి అభ్యర్థి గెలపొందడంతో శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేసుకున్న సంబరాలు ఆకాశాన్నంటాయి ఈ సందర్భంగా తెదేపా ఎంపీటీసీ అభ్యర్థి షేక్ రుక్సానా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎంపీటీసీగా మాపై నమ్మకంతో అభ్యర్థిగా నిలబెట్టిన మన ప్రియతమ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గ్రామ మండల నాయకుల ఆధ్వర్యంలో వారి ఆశీస్సులతో మరియు గ్రామంలో ఉండి ఓటు వేసి గెలిపించుకున్న ప్రతి ఒక్కరికి నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని



అన్నారు. నన్ను గెలిపించుకున్నందుకు గ్రామ అభివృద్ధి కోసం నా సాయశక్తుల కృషి చేస్తానని గ్రామ ప్రజలకు తెలియజేస్తున్నాను అని షేక్ రుక్సానా అన్నారు. అదేవిధంగా తెదేపా గ్రామ అధ్యక్షుడు షేక్ హాజం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులకు పార్టీ కార్యకర్తలకు గ్రామ ప్రజలకు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని గ్రామ అభివృద్ధిలో మా వంతు కృషి తప్పకుండా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర మైనారిటీ నాయకులు ఫరూక్. మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి. నాయకులు జయప్రకాశ్ రెడ్డి. జయంత్ రెడ్డి. గడివేముల మండల తెదేపా ప్రధాన కార్యదర్శి షేక్ నజీర్ అహ్మద్ (వలి) తదితరులు పాల్గొన్నారు.

మాజీ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవమ్మ గారి

స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం

వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కటారుకొండ సాయికుమార్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో శనివారం పత్తికొండ మాజీ శాసనసభ్యులు



కంగాటి శ్రీదేవమ్మ గారి పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కట్టారు కొండ సాయికుమార్ ఆధ్వర్యంలో కర్నూల్ నగర శివారులో ఉన్నటువంటి విజ్ఞాన మందిరం అనాధ శరణాలయంలో విద్యార్థులకు అన్న వితరణ కార్యక్రమము మరియు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమము నిర్వహించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు రెడ్డి పోగు ప్రశాంత్ విద్యార్థి భాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడుమూరు గిరీష్ మాట్లాడుతూ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. కటారి కొండ సాయికుమార్ మాట్లాడుతూ శ్రీదేవమ్మ గారి స్ఫూర్తితో సేవ దృక్పథంతో భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలకు నడుము బిగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సనత్ నగర్ సతీష్ అలీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు



జడ్పిటిసి వైసిపి అభ్యర్థిగా దేసు విజయం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 7: బండి ఆత్మకూరు మండలం వైయస్సార్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా దేసు వెంకట్రామిరెడ్డి విజయం సాధించారు. సమీప అభ్యర్థి తులసి రెడ్డి పై 1940 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

కనకవీడు లో సందుల .దానమ్మ విజయం

నందవరం పల్లె వెలుగు నవంబర్ 7 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో





నందవరంలో మండలంలో కనకవీడు గ్రామ టిడిపి ఎంపిటిసి-1 కి పోటీ చేసిన దానమ్మ వైసిపి అభ్యర్థి పై 119 మెజారిటీ తో విజయం సాధించారు.తన పై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ నాయకులకు,కార్యకర్తలకు ముక్యంగా పార్టీ సీనియర్ నాయకులు రఘుమూర్తి స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో పార్టీ కార్యకర్తలు పెద్దయ్య గౌడ్, ఆమోస్ మామిడికాయల రాజు ,శివన్న, విజయ్, దస్తగిరి ఆటో ,దస్తగిరి, బీచుపల్లి , శివ, పాల్గొన్నారు

ఎమ్మిగనూరు వైయస్సార్ పి పార్టీ జెడ్పిటిసి విజయం

మా నమ్మకమే మా విజయం,,,,


ఎమ్మిగనూరు ప్రజలకు రుణపడి ఉంటాం,,,,,,

గుమ్మల చిట్టమ్మ,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 7 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు మండలంలో కలగొట్ల నాగలాపురం గ్రామానికి చెందిన గుమ్మల చిట్టెమ్మ వైఎస్ఆర్పి జడ్పిటిసి గా విజయం సాధించింది 10.163 మెజార్టీతో కైవాసం సాధించుకున్నారు ఎమ్మిగనూరు మండల ప్రజలకు మరింత సేవా అభివృద్ధికి ముందంజలో ఉంటామని గుమ్మల చిట్టెమ్మ తెలిపారు ఈ కార్యక్రమంలో గుమ్మల అబ్రహం రాజీవ్ గ్రామ పెద్దలు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

బాదంపప్పు బద్ద మీద దీపావళి శోభ.





నంద్యాల ప్రతినిధి. నవంబర్ 07. (పల్లె వెలుగు):నంద్యాల కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ దీపావళి పర్వదినం పురస్కరించుకొని బాదంపప్పు బద్ద మీద మైక్రో బ్రష్ తో వాటర్ కలర్ పెయింటింగ్స్ ద్వారా దీపావళి గురించి సూక్ష్మ చిత్రాలను వేశారు. ఈ చిత్రం వేయడానికి రెండున్నర గంటల సమయం పట్టిందన్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ఈ చిత్రం లో నరకాసురుడనే రాక్షసున్ని సత్యభామ సంహరిస్తునట్లు, ప్రక్కనే శ్రీకృష్ణుడు వున్నట్లు, నరకాసురుడు భయంకర రూపంలో వున్నట్లు,అలాగే ఆరు ప్రమిదల దీపాలు వరుసగా వున్నట్లు ఇలా చిన్న బాదంపప్పు మీద ఇన్ని సూక్ష్మ చిత్రాలను వేసాను.భారత దేశంలో దీపావళి పండుగ అత్యంత వేడుకగా జరుపుకుంటారు.హిందువులకు ముఖ్యమైన పండుగ. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు సత్యభామతో కలసి లోక కంటకుడైన నరకాసురుని వధించినందులకు గుర్తుగా ప్రజలు సంతోషంగా ఈ పండుగ ను జరుపుకుంటారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా నిలుస్తుంది. దీపావళి అంటే “దీపాల వరుస “అని అర్థం. దీప అంటే కాంతి లేదా దీపం మరియు ఆవలి అంటే వరుస. ఈ రెండు పదాల కలయిక వల్ల దీపావళి అని అంటారు. చీకటిని పారద్రోలుతూ ఇళ్ల ముందర ప్రమిదలతో దీపాలు వెలిగిస్తారు. రాత్రి వేళలో పిల్లలు, పెద్దలు టపాసులు కాలుస్తూ ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. అందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు.

జడ్పిటిసి కైవసం చేసుకున్న గడివేముల మండల టిడిపి.



పల్లె వెలుగు దినపత్రిక గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం టీడీపీ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి బండి లావణ్య లక్ష్మి 26591 ఓట్లు పోల్డ్ అయితే కౌంటింగ్ ఫలితాల్లో 2265 ఓట్ల మెజారిటీతో గెలవడం జరిగింది గడివేముల మండలం జడ్పీటీసీ స్థానాన్ని ఆమె కైవసం చేసుకోవడం జరిగింది. ఇందుకు ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరు చరిత రెడ్డి నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి వెంకటరెడ్డి గడివేముల మండలం మాజీ ఎంపీపీ వంగల శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకారం అధ్యక్షులు దేశం సత్యనారాయణ రెడ్డి వీరందరికీ పేరుపేరునా నన్ను జడ్పిటిసి అభ్యర్థిగా గెలుపొందినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను తెలియజేయడం జరిగింది.

సి.వి.రామన్‌కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు, నవంబర్ 07 చరిత్రలో మనం గుర్తుంచుకోవలసిన గొప్ప మహనీయులు చంద్రశేఖర వెంకట రామన్ (సి.వి.రామన్) జన్మదినం సందర్భంగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. సి.వి.రామన్ తిరుచినాపల్లిలోని అయాన్ గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు చంద్రశేఖర్ అయ్యర్, పార్వతి అమ్మాల్ కాగా, భార్య లోక సుందరి అమ్మల్. ఆయన విశాఖపట్నంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసి, పన్నెండవ ఏటనే మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. ప్రెసిడెన్సీ కళాశాలలో ఎంఏ భౌతిక శాస్త్రం అభ్యసించి స్వర్ణ పతకం సాధించారు. కేవలం రెండు వందల రూపాయల విలువైన పరికరాలతో సముద్రపు నీలిరంగుకు కారణం కాంతి పరిక్షేపణం అని గుర్తించిన మహాశాస్త్రవేత్త ఆయన. ఆయన చేసిన అపార సేవలకు గాను పంతొమ్మిది వందల ఇరవై తొమ్మిదిలో నైట్‌హుడ్ బిరుదు, పంతొమ్మిది వందల ముప్పైలో నోబెల్ బహుమతి, పంతొమ్మిది వందల యాభై నాలుగులో అత్యున్నత పురస్కారం భారతరత్న వరించాయి. భారతదేశంలో పుట్టి, ఇక్కడే ప్రయోగాలు చేసి నోబెల్ సాధించిన ఏకైక శాస్త్రవేత్త ఆయనే కావడం విశేషం. ఇటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి పౌరుడు గొప్ప శాస్త్రవేత్తగా ఎదగాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆదివారం జరుపుకోనున్న దీపావళి పండుగ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు

ఉమా మార్కండేయేశ్వర ఆలయంలో మార్గాని దంపతుల పూజలు

రాజమండ్రి, నవంబర్ 07 (పల్లె వెలుగు , దినపత్రిక)





దీపావళి ముందురోజు వచ్చే మాస శివరాత్రి సందర్భంగా రాజమహేంద్రవరం గోదావరి గట్టున ఉన్న ఉమా మార్కండేయేశ్వర స్వామి ఆలయంలో బీసీ జేఏసీ ఉభయ రాష్ట్రాల చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, ప్రసూనాంబ, విజయ్ కృష్ణ, మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్, మోనా దంపతులు, వారి కుమార్తెలు జయని, శివాన్విలతో కలిసి లక్ష బిల్వార్చన, కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం ఉదయం గోదావరి పుష్కర ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు చేసి, గోదావరి జలాన్ని తెచ్చి స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేశారు. గత ఏభై ఐదు సంవత్సరాలుగా తమ కుటుంబం ఈ పూజలు ఆనవాయితీగా నిర్వహిస్తోందని, ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకున్నట్లు మార్గాని నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మీడియాతో మాట్లాడుతూ మార్కండేయ ఘాట్ వద్ద పరిస్థితి దారుణంగా ఉండటంతో పుష్కర ఘాట్ వద్ద పూజలు చేశామన్నారు. కార్తీక మాసం వస్తున్నా కనీస ఏర్పాట్లు చేయలేని దుస్థితిలో అధికారులు ఉన్నారని విమర్శించారు. రాజమండ్రిలో పైప్‌లైన్, కేబుల్ లైన్ల పేరుతో ఇష్టమొచ్చినట్టు గోతులు తవ్వి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పష్టమైన కార్యాచరణ లేకుండా ఇవిఎం ఎమ్మెల్యే చేపడుతున్న పనులతో నగరం భ్రష్టుపడుతోందన్నారు. ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి సిటీపై దృష్టి పెట్టాలని సూచించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో డెబ్భై రెండు డివిజన్లతో పాటు మేయర్‌గా బలమైన అభ్యర్థులను బరిలోకి దింపుతామన్నారు. పన్నుల ద్వారా వసూలు చేస్తున్న కోట్ల రూపాయలను సిఎఫ్ఎంఎస్‌కు జమ చేయకుండా వాటితోనే నగరాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. కేంద్రం నుంచి అమృత్ పథకం ద్వారా ఏడాదికి రెండు వందల కోట్ల నిధులు వస్తాయని, ఆ నిధులతో పనులు పూర్తి చేయవచ్చన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలిచ్చినా గోదావరి కాలుష్యం ఆగలేదని, పేపర్ మిల్లుపై కఠిన చర్యలు లేవని రౌతు సూర్య ప్రకాశరావుతో కలిసి ఘాట్ వద్ద పరిస్థితిని పరిశీలించిన అనంతరం విమర్శించారు. ప్రజలందరూ వైసిపికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ గుడూరి శ్రీనివాస్, రాధిక దంపతులు, మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ సభ్యుడు రౌతు సూర్య ప్రకాశరావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వాసంశెట్టి గంగాధరరావు, నాయకులు పొలసానపల్లి హనుమంతరావు, పోలు విజయలక్ష్మి, అజ్జరపు వాసు, సంకిస భవానీప్రియ, మార్తి లక్ష్మి, రొక్కం త్రినాథ్, యజ్జవరపు మరిడయ్య, యజ్జవరపు శ్రీనివాస్, దాసి వెంకట్రావు, నల్లా రామాంజనేయులు, ముప్పన ప్రభాకర్, బిల్డర్ చిన్నా, పీతా రామకృష్ణ, సేపేని ఈశ్వరరావు, మదీనా భాషా, అనంతలక్ష్మి, వట్టికూటి కృష్ణవేణి, అనూరాధ, రేగుళ్ల నాని, అల్లు జయరాజ్, మడికి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

జిల్లా తొలి జడ్పీ చైర్మన్ పీఠం కూటమి కైవసం





రంపచోడవరం, నవంబర్ 07 పల్లె వెలుగు నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాలో జరిగిన తొలి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ఆధిపత్యం ప్రదర్శించిన కూటమి పక్షాలు జిల్లా మొదటి జడ్పీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుని తమ సత్తాను చాటుకున్నాయి. జిల్లా ప్రధాన కేంద్రమైన రంపచోడవరం జడ్పీటీసీ స్థానం నుండి కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి ముర్ల రాజశేఖర్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఎన్నికల్లో ముర్ల రాజశేఖర్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి అయిన వైఎస్ఆర్సీపీ అభ్యర్థి బండా రామకృష్ణపై ఐదు వందల ముప్పై రెండు ఓట్ల స్పష్టమైన మెజారిటీతో గెలుపొందారు. ఈ గెలుపుతో రంపచోడవరం కేంద్రంలో కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నాయి. మరోవైపు రాజవొమ్మంగి మండల జడ్పీటీసీ స్థానంలోనూ కూటమి అభ్యర్థి విజయధ్వంకా మోగించారు. రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి భర్త మఠం విజయ భాస్కర్ రెడ్డి టిడిపి తరఫున పోటీ చేసి రాజవొమ్మంగి జడ్పీటీసీగా ఘన విజయం సాధించారు. నూతన జిల్లా ఆవిర్భావం తర్వాత జరిగిన ఈ తొలి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల్లో తమకున్న ఆదరణను మరోసారి నిరూపించుకుంది. పోలవరం జిల్లా రాజకీయాల్లో ఈ విజయాలు కీలక ఘట్టంగా నిలిచాయని నాయకులు హర్షం వ్యక్తం చేశారు

యానాంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా గార్మీ షరీఫ్ వేడుకలు

యానాం, నవంబర్ 07 (పల్లె వెలుగు దినపత్రిక) శాంతి, కరుణ, మానవత్వపు మార్గాన్ని ప్రతి చాటిచెబుతూ స్థానిక ముస్లింలు అందరూ ఒకే





పట్టణంలో ముస్లిం కమ్యూనిటీకి చెందిన రిజ్వాన్ ఆధ్వర్యంలో స్థానిక ముస్లింల ఐకమత్యం, సమిష్టి సహకారంతో గార్మీ షరీఫ్ (గ్యారీ్వ షరీఫ్) వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఇస్లామిక్ చరిత్రలో విశేష ప్రాధాన్యత కలిగిన గొప్ప ఆధ్యాత్మిక గురువు హజ్రత్ గౌస్ ఏ ఆజమ్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ స్మరణార్థం ఏర్పాటు చేసిన ఈ సభ, ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకునేలా చేశాయి. ఈ పవిత్రమైన దినాన్ని పురస్కరించుకుని మశీదులను సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచే ముస్లింలు ప్రత్యేక నమాజులు, ప్రార్థనలు, పవిత్ర గ్రంథ ఖుర్ఆన్ పఠనంతో పాటు దైవ కీర్తనలు (నాత్), దువాలు భక్తిశ్రద్ధలతో చేశారు. హజ్రత్ గౌస్ ఏ ఆజమ్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ చూపిన ఒక్కరూ అనుసరించాలని మతపెద్దలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం సర్వమానవాళికి శాంతి, సౌభాగ్యం కలగాలని, దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఎలాంటి ఆపదలు, అనారోగ్యాలు లేకుండా

ఆయురారోగ్యాలతో, ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ సామూహిక ప్రార్థనలు (దుఆ) నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలలో భాగంగా పేదలకు, సామాన్యులకు భోజనాలు, తీపి పదార్థాలను పంపిణీ చేశారు. దైవ మార్గంలో నడుస్తూ పేదలకు సహాయం చేయడం ద్వారానే నిజమైన ఆనందం లభిస్తుందని వక్తలు ఉద్బోధించారు. ఇస్లాం బోధించే దాతృత్వాన్ని, సోదరభావాన్ని చోట చేరి ఈ ఆధ్యాత్మిక సమావేశం, పండుగ వాతావరణంలో విజయవంతంగా జరిపించారు. యానాం ప్రాంతంలో సర్వమత సమ్మేళనానికి, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ కార్యక్రమంలో మతపెద్దలు, కమిటీ సభ్యులు, యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో ముస్లింలు ఎంతో ఉత్సాహంగా, భక్తి భావంతో పాల్గొన్నారు. మతపరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సమాజంలో శాంతియుత వాతావరణం మరింత పెంపొందుతుందని, సమాజంలో ప్రతి ఒక్కరూ తోటి వారితో ప్రేమానురాగాలతో మెలగాలని ముస్లిం పండితులు ఈ సందర్భంగా సూచించారు. సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ సాగిన ఈ వేడుకలు స్థానికంగా అందరినీ ఆకట్టుకున్నాయి

తుపాను బాధితులకు బాసటగా ఇన్ఫోసిస్ ఫౌండేషన్, సత్యసాయి దివ్యామృతం



యానాం, నవంబర్ 07 పల్లె వెలుగు తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయి నిరాశ్రయులైన యానాం ప్రజలకు పలు స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నాయి. ఇందులో భాగంగా యానాంలోని సావిత్రి నగర్‌లో ఇన్ఫోసిస్ ఫౌండేషన్, విశాఖపట్నానికి చెందిన శ్రీ సత్యసాయి దివ్యామృతం సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక సహాయక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా తుపాను బారిన పడిన రెండు వేల బాధిత కుటుంబాలకు అత్యవసర నిత్యావసర వస్తువులతో కూడిన సహాయక కిట్లను పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. యానాం ప్రజాపనుల శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ప్రత్యేక చొరవ, దిశానిర్దేశంతో ఈ సహాయక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. విపత్కర పరిస్థితుల్లో తుపాను బాధితులకు అండగా నిలిచేందుకు ఆయన అందించిన విశేష సహకారం, చేసిన కృషి ఈ కార్యక్రమానికి ఎంతో తోడ్పాటునందించాయి. ఈ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ ఆంధ్రప్రదేశ్ సీఎస్ఆర్ హెడ్ కొంచాడ కిషోర్ కుమార్, ఆదిత్య, సుమంత్, కోమలి పాల్గొన్నారు. అలాగే శ్రీ సత్యసాయి దివ్యామృతం సంస్థ ప్రతినిధులు, శంకర్ రావు ఎమ్మండి తదితరులు కూడా ఇందులో పాల్గొని తుపాను బాధిత ప్రజలకు స్వయంగా సహాయక కిట్లను అందజేసి తమ సేవా దృక్పథాన్ని ప్రదర్శించారు

ప్రాదేశిక ఎన్నికల ఫలితాల్లో అధికార

టీడీపీకి, ఫ్యాన్ ఎదురుదెబ్బ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల, గోస్పాడు మండలాల్లో అత్యధిక ఎంపిటిసిలను ఫ్యాన్ కైవసం చేసుకున్నది. గోస్పాడు 12 ఎంపిటిసిల్లో రెండు ఎంపిటిసికి టిడిపి పరిమితమైనది. నంద్యాల 15 ఎంపిటిసిల్లో ఆరు ఎంపిటిసిలకు సైకిల్



పరిమితమైనది. నంద్యాల నియోజకవర్గంలో ప్రాదేశిక ఫలితాలపై టిడిపి సీనియర్ నేతలు పెదవి విరుస్తున్నారు. రెండు మండలాల్లో ఆయా గ్రామాల నాయకులపై రెండు మండలాల గ్రామ స్థాయి నాయకుల పెత్తనమే కారణం అని సీనియర్ నాయకులు అంటున్నారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి స్వగృహానికి భారీగా వైసిపి నాయకులు చేరుకుంటున్నారు. నిన్న మున్సిపల్ ఎన్నికల్లో గిరా గిరా తిరిగిన ఫ్యాను... నేడు పల్లె పోరులో జెడ్ స్పీడ్ లో ఫ్యాను టిడిపి శ్రేణులకు దిమ్మతిరిగేలా చేసింది. ఫ్యాను గాలికి అధికార టీడీపీ కకావికలం అయింది. స్థానిక పోరులో నంద్యాల నియోజకవర్గంలో వైసీపీ అధిపత్యం, టీడీపీ ఓటమికి కారణాలపై రాజకీయ విశ్లేషకుల ఫోకస్ పెట్టారు. నంద్యాల, గోస్పాడు మండలాల్లోని ఆయా గ్రామాల నాయకులపై టీడీపీ గ్రామ నాయకుల పెత్తనమే కారణం అంటున్న రాజకీయ విశ్లేషకులు. సార్వత్రిక ఎన్నికల్లో పెద్దాయన గెలుపు కోసం శ్రమించామంటున్న రెండు మండలాల ఆయా గ్రామ ప్రధాన నాయకులు చర్చించుకుంటున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తమపై గ్రామ స్థాయి నాయకులు పెత్తనం ఏమిటంటున్న ఆయా గ్రామాల సీనియర్ నాయకులు. నంద్యాల అధిష్టానం దృష్టి సారించకపోతే రాబోయే రోజుల్లో భారీ మూల్యం తప్పదంటున్న రాజకీయ విమర్శకులు.

ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, నవంబర్ 07 పల్లె వెలుగు వెలుగుల పండుగ దీపావళి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. నరకాసుర సంహారంతో ముడిపడిన ఈ పర్వదినం అన్యాయం ఎంత బలమైనదైనా అంతిమ విజయం ధర్మానిదేననే సందేశాన్ని ఇస్తుందన్నారు. ప్రతి ఇంటా ఆనందదీపాలు వెలగాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, సుభిక్షతతో ముందుకు సాగాలని, రైతులు, కార్మికులు, మహిళలు, యువత సహా అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో దీపావళి కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నారు. రాష్ట్ర ప్రజలకు ఈసారి దీపావళి ముందుగానే వచ్చిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సాధించిన ఘనవిజయమే అందుకు నిదర్శనమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పురాణాల్లో నరకాసురుడి అహంకారానికి అంతం పలికినట్లే, రాష్ట్ర ప్రజలు ఓట్లనే ఆయుధాలుగా మలిచి జగన్ రాజకీయ అహంకారాన్ని దహనం చేశారని వ్యాఖ్యానించారు. దీపావళి మంటల్లో వైసీపీ అరాచక రాజకీయాలను కాల్చి బూడిద చేసినంత స్పష్టంగా ప్రజలు తీర్పునిచ్చారన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయంతోనైనా జగన్‌కు కనువిప్పు కలుగుతుందని భావించామని, కానీ ఆయన వైఖరిలో మార్పు రాకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని విమర్శించారు. చివరకు సొంత రాజకీయ కంచుకోటగా చెప్పుకొనే పులివెందులలోనూ వైసీపీకి ఎదురైన పరాభవం జగన్‌పై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. అవినీతి, అక్రమాస్తుల కేసులు ఎదుర్కొంటూ ప్రజలకు నీతులు చెప్పే నైతిక అర్హత జగన్‌కు ఎక్కడిదని ప్రశ్నించారు. అధికారం కోల్పోయినా అహంకారం వీడని జగన్‌కు ప్రజాస్వామ్యంలో స్థానం నిర్ణయించేది ప్రజలేనన్న వాస్తవం ఇంకా అర్థం కాలేదని మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోయిన ప్రతిసారీ ప్రజాతీర్పును ప్రశ్నించడం జగన్ రాజకీయ దివాళాకోరుతనానికి పరాకాష్ఠ అని ధ్వజమెత్తారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే కలలు కనడం మానుకోవాలని, ఆయన విధ్వంసకర రాజకీయాలకు మరోసారి అధికారం అప్పగించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఏమాత్రం సిద్ధంగా లేరని తాజా ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com